


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 16-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 135 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఉగ్రదాడికి బుద్ధిచెబుదాం



వారిని క్షమించం

ముష్కరుల ప్రయత్నాలు సాగనివ్వం

అమరులైన సీఆర్‌పీఎఫ్ జవాన్లకు సెల్యూట్

అమర సోదరుల కుటుంబాలను ఆదుకుంటాం

పాక్‌కు గట్టి హెచ్చరిక

భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చాం

ప్రధాని నరేంద్ర మోదీ

దిల్లీ : పుల్వామా ఉగ్రదాడికి భారత్ దీటైన జవాబు ఇస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అమరులైన జవాన్ల కుటుంబాలకు ప్రధాని సంతాపం తెలిపారు. దిల్లీలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించిన మోదీ.. ఉగ్రదాడిపై మాట్లాడారు. భారత్‌ను అస్థిరపరిచేందుకు ముష్కరులు చేస్తున్న ప్రయత్నాలు సాగవని స్పష్టం చేశారు.

పుల్వామా ఉగ్రదాడికి 130 కోట్ల భారతీయులు దీటైన జవాబిస్తారని మోదీ

తరువాయి 2లో..

## పాక్‌ను ఒంటరి చేస్తాం



దిల్లీ: అత్యంత ప్రాధాన్యత దేశాల జాబితా నుంచి పాకిస్థాన్‌ను ఉపసంహరించుకుంటు

తరువాయి 2లో..

## వీర జవాన్.. అమర్ రహే



బుద్గామ్: వీర్ జవాన్.. అమర్ రహే నినాదాలతో కశ్మీర్‌లోని బుద్గామ్ సీర్పీఎఫ్ క్యాంప్

తరువాయి 2లో..

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

### వీరసైనికుల కుటుంబాలకు సానుభూతి

### వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



హైదరాబాద్: జమ్మూకశ్మీర్ పుల్వామా జిల్లాలో సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా పేర్కొన్నారు. వీర సైనికులకు సంఘీభావం ప్రకటించారు. ముష్కరులు సాగించిన

తరువాయి 2లో..

## ఏపీ డీఎస్సీ ఫలితాలు విడుదల



రాజమహేంద్రవరం: ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డీఎస్సీ పరీక్ష మెరిట్ జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాజమహేంద్రవరంలో మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 7,902 ఉపాధ్యాయ పోస్టులకు ప్రభుత్వం డీఎస్సీ ప్రకటన విడుదల చేసింది. ఈ పోస్టులకు 6,08,155 మంది దరఖాస్తు చేయగా.. 5,05,547 మంది పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలు, సబ్జెక్టుల వారీగా మెరిట్ జాబితాను ప్రకటించారు.

తరువాయి 2లో..



## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎవర్ని వ్యతిరేకించినా జగన్ జైలుకే
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి : కేంద్రంతో చేసే పోరాటంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు పార్టీ నేతలకు స్పష్టంచేశారు. మోదీ, కేసీఆర్, జగన్ కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడారు. కేసీఆర్, మోదీ.. ఇద్దరిలో ఎవరిని వ్యతిరేకించినా జగన్ జైలుకు వెళ్లే స్థితిలో ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌కు దీటుగా అమరావతి అభివృద్ధి చెందుతోందని.. అందుకే కేసీఆర్ అభద్రతా భావంతో ఉన్నారని విమర్శించారు. పార్టీకి నష్టం చేకూర్చే చర్యలు ఎక్కడ జరిగినా నేతలు కనిపెట్టాలని సూచించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే పనులను ఆ వర్గం నేతలే ఖండించాలని.. బంధుత్వాలు, పార్టీ వేర్వేరు అనే స్ఫూర్తి అందరిలో రావాలని చెప్పారు. ఎన్నికల ముందు కూటమి అసాధ్యమన్న దాన్ని సుసాధ్యం చేశామన్న సీఎం.. ఫ్రంట్‌తో భాజపా నేతల్లో భయం పుట్టిందని వ్యాఖ్యానించారు.

## సబ్ సెంటర్లను ఇ-సబ్ సెంటర్లుగా మారుస్తున్నాము



విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్లను ఇ -సబ్ సెంటర్లుగా మార్చబోతున్నామని, సబ్ సెంటర్స్ లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ , పారిశుద్యం తదితర అన్ని రకాల మౌలిక వసతులతో పాటు విశాలమైన గదులతో ఆధునీకరణ చేయడం జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనంమాలకొండయ్య తెలిపారు. శుక్రవారం కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల వైద్యాధికారులతో మాతాశిశు మరణాలు, మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ , తల్లీ సురక్షా పథక అమలు, యన్టీఆర్ వైద్యపరీక్ష, చంద్రన్న సంచార వైద్య చికిత్స, పలకరింపు, ఆర్బీయస్ కె, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్, మెంటల్ హెల్త్ కేర్, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ఉచిత డయాలసిస్ కార్యక్రమం, ముఖ్యమంత్రి ఇ-ఐ

తరువాయి 2లో..

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు



హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 19న మాఘశుద్ధ పౌర్ణమి కావడంతో అదే రోజు ఉదయం 11.30 గంటలకు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. కేబినెట్ విస్తరణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. శుక్రవారం రాజ్‌భవన్‌కు వెళ్లిన కేసీఆర్.. గవర్నర్ నరసింహన్‌తో సమావేశమయ్యారు. గవర్నర్‌తో సీఎం భేటీ అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కేబినెట్ విస్తరణపై ప్రకటన వెలువడింది. మంత్రివర్గ

తరువాయి 2లో..

## సీటీఓ ఇంట్లో ఏసీబీ సోదాలు



కర్నూలు: కమర్షియల్ ట్యాక్స్ అధికారి నాగేంద్రప్రసాద్ ఇళ్లలో సోదాలు కొనసాగతున్నాయి. కర్నూలు, తిరుపతి, హైదరాబాద్, అనంతపురంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది.

సోదాల్లో భారీగా ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. అనంతపురంలో అపార్ట్‌మెంట్, కర్నూలులో ఇల్లు, 630 గ్రా. బంగారం గుర్తింపు, బ్యాంకు పాసు పుస్తకాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాగేంద్ర ప్రసాద్ భారీగా అక్రమాస్తులను కూడబెట్టారు. గతేడాది డిసెంబర్ 7న రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి నాగేంద్ర ప్రసాద్ పట్టుబడిన విషయం తెలిసిందే. నాగేంద్ర ప్రసాద్ బంధువుల ఇళ్లపై కూడా సోదాలు జరుపుతున్నారు.




## జగన్ పార్టీ ఒక డ్రామా కంపెనీ

### మంత్రి నారా లోకేష్

కృష్ణా: జగన్ దొంగబ్బాయని, జగన్ పార్టీ ఒక డ్రామా కంపెనీ అని మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో నాలుగు డ్రామాలు ఆడారన్నారు.

ఎంపీ రాజీనామాలు, కోడికత్తి, ఆవు అంబులెన్స్ డ్రామాలు ఆడారని ఆరోపించారు. పార్టీ టికెట్లు రాని వాళ్లే పార్టీని వీడుతున్నారని లోకేష్ తెలిపారు. గెలుపు గుర్రాలకే పార్టీ టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఎవరి పనితీరు ఏంటో చంద్రబాబుకు తెలుసన్నారు.

రాబోయే ఎన్నికల్లో 150 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు 30 రోజుల ముందు పొత్తులపై సీఎం నిర్ణయం తీసుకుంటారని మంత్రి లోకేష్ తెలిపారు.



# జూట్ మిల్లును వెంటనే తెరిపించాలి



మధురవాడః జనసేన, సిపిఎం (సిటు) పార్టీల అద్వర్యంలో చిట్టివలసలో ఉన్న జూట్ మిల్లుని తెరిపించాలని శుక్రవారం చలో విశాఖ పాదయాత్రను జన సైనికులు మరియు సిఐటియు నాయకులు చిట్టివలస నుండి విశాఖ కలెక్టరేట్ ఆఫీస్ వరకు జూట్ మిల్ సమస్యను పరిష్కరించాలని చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని, జన సైనికులకు సీపీఐ నాయకులకు కొమ్మాది కూడలి వద్ద జనసేన పార్టీ విశాఖ పార్లమెంటరీ వర్కింగ్ సభ్యుడు సంతోష్ బరాటం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సంఘీభావం తెలియజేశారు,

ఇదేవిధంగా కొమ్మాది జంక్షన్ నుంచి విశాఖ కలెక్టరేట్ ఆఫీస్ వరకు కూడా పాదయాత్ర చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు బివి కృష్ణయ్య ,విశాఖ పార్లమెంటరీ కార్యవర్గ సభ్యుడు సంతోష్ నాయుడు, జనసేన నాయకులు ఈశ్వరరావు, సాగర్ మల్ల ,జగ్గు పల్లి నాని , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముసిపల్ కమిషనర్ సేవలు అభినందనీయం



నర్సీపట్నంః నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన జె.సురేంద్ర సేవలు అభినందనీయమని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు రామచంద్రపురంకు బదిలీ అయిన సురేంద్రను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో కమిషనర్‌గా పని చేసిన సురేంద్ర ఎన్నో సేవలను అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, చైర్ పర్సన్ తనయుడు దొరబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు లారీ బోల్తా : ట్రాఫిక్‌కి అంతరాయం



మధురవాడ : మధురవాడ ఫ్లైఓవర్ వంతెన దగ్గరలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు నర నుండి మూడు గంటల లోపు సమయంలో గంగవరం పోర్టు నుండి రాజస్తాన్కు బొగ్గు లోడుతో వెళుతున్న భారీ వాహనం అదుపుతప్పి విభాగినిని గుద్దుకొని ప్రక్క సర్వీస్ రోడ్లోలో బోల్తా పడినట్లు పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు, డ్రైవర్కు గాని, క్లీనర్కి కానీ ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు, వెంటనే వెంటనే స్పందించిన పియం పాలెం పోలీసుల క్రేన్ల సహాయంతో వాహనాన్ని తీయించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

## ఎంపిడిఒగా కోటేశ్వరరావు

రోలుగుంట : రోలుగుంట మండల ఎంపిడిఒగా విజయనగరం జిల్లాలో విధులు నిర్వహించిన కోటేశ్వరరావును నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా కొనసాగిన శచిదేవి బదిలీల్లో భాగంగా వేరే ప్రాంతానికి వెళ్లారు. ప్రస్తుతం తాత్కాలిక ఎంపిడిఒగా మండల పంచాయతీరాజ్ విస్తరణాధికారి మల్లిఖార్జునరావు వ్యవహరిస్తున్నారు.

# అప్పన్నను దర్శించుకున్న బ్రిటీష్ డిప్యూటి హైకమీషనర్



సింహాచలం : సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం నాడు బ్రిటీష్ డిప్యూటి హై కమీషనర్ ఆండ్రు ఫ్లెమింగో స్వామివారిని దర్శించుకున్నారు . సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయఅధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు వీరికి అందజేశారు అనంతరం ఆయన ఆలయశిల్పకళాసంపదను చూసి ముగ్దులయ్యారు ఆలయ వైదికులును ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకొని తన్మయత్వం చెందారు.

## పసుపు కుంకుమ డబ్బులు ఇప్పించాలి

రావికమతం : ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రూ.10వేల చొప్పున పసుపు కుంకుమ సొమ్మును తమ సంఘానికి ఇప్పించాలని కొత్తకోటకు చెందిన జైసంతోషిమాత స్వయం సహాయ సంఘం మహిళలు కోరుతున్నారు. గ్రామానికి చెందిన 12 మంది మహిళలు 17 ఏళ్ల క్రితం జైసంతోషిమాత స్వయం సహాయక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా తొలి విడత పసుపు కుంకుమ సొమ్ము అందుకున్నారు. అయితే రెండో విడతలో ఈ గ్రూపు సభ్యులు ఎవరికీ పసుపు కుంకుమ కింద రూ.10వేలు చెక్కులు రాలేదు. గ్రామంలో అన్ని డ్వాక్రా మహిళలకు చెక్కులు వచ్చినప్పటికీ తమ గ్రూపులోని సభ్యులు ఎవరికి రాలేదని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పూడి హైమావతి, మలిరెడ్డి సునీత విలేకర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంఘానికి పసుపు కుంకుమ చెక్కులు వెంటనే అందించాలని అధికారులను కోరుతున్నారు.

## తూగో పోలీసుల పలకజీడివాసుల ఆందోళన

కొయ్యూరు : యు.చీడిపాలెం పంచాయతీ పలకజీడి ప్రజలు తూర్పుగోదావరి జిల్లా పోలీసుల చర్యలతో ఆందోళన చెందుతున్నారు. ఆ జిల్లాకు చెందిన కొందరు పోలీసులు వచ్చి మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యుల ఆచూకీ తెలపాలంటూ ఒత్తిడి చేశారని స్థానికులు తెలిపారు. తాంబేలు రవి, పాంగి అర్జున్, కె.శ్రీను, బాకూరు రాజు, పి.వెంకటేశ్వర్లు, కె.ప్రసాద్ అనే ఆరుగురిని వారి బైకులను వెంట తీసుకుపోయారని చెప్పారు. దీనిపై స్థానికులు విశాఖజిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారిని విడిచిపెట్టారన్నారు. మారుమూల గ్రామాల్లో భయాందోళనలు సృష్టించడం తగదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

## ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



కంచరపాలెం: మహిళలు స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలని ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిధి మస్జీద్ వీధిలో మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను శుక్రవారం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మహిళలకు చేయూతనిచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయని అదేవిదంగా మహిళలు సవయం శక్తి తో ఎదిగే విదంగా డ్వాక్ర పొదుపు సంఘాల పేరిట తక్కువ వడ్డీకే బ్యాంక్ రుణాలు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఆడ పిల్లలను భారంగా బావిస్తున్న పరిస్థితుల నుంచి వారికి రక్షణ కల్పించడంతోపాటుగా సమాజంలో వారి ఆవశ్యకత, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం గురించి అందరికీ విస్తరించాలనే ఉదేశంతో కేంద్ర ప్రభుత్వం భేటి బచావో - భేటి పడావో కార్యక్రమం ద్వార ఆడ పిల్లలకు పూర్తి స్థాయిలో విద్యను అందించే విదంగా చర్యలు చేపట్టిం దన్నారు. కార్యక్రమాన్ని మైనారిటీ కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచలకుడు వి.ఎస్ .ఎస్ శాస్త్రి పర్యవేక్షించారు. కార్య క్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు ఎం.డి జాకీరుద్దీన్, బీజేపీ నాయకుడు కాళ్ళ ఆదిబాబు, వార్డు అధ్యక్షురాలు భారతి డ్వాక్ర మహిళలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్లో (ముంగిట్లో రవాణా శాఖ కార్యక్రమం)



ఎల్ఎల్ఆర్‌ను అందజేస్తున్న రవాణాశాఖ అధికారులు మరియు ఉత్తరాంధ్రా ఎజిఎమ్ ఎం.వి.సురేష్

విశాఖపట్నం : (రెడ్నమ్ గార్డెన్స్)లో గల శ్రీచైతన్య స్కూల్‌లో హిందీ మేళా ఘనంగా నిర్వహించారు. మీ ముంగిట్లో రవాణా శాఖ అనే కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరికీ లైసెన్స్ ఉండేవిధంగా ఈ కార్యక్రమాన్ని డి.టి.సి.వెంకటేశ్వర రావు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎ.హెచ్.ఖాన్ (రిటైర్డ్ ఆర్.టి.ఒ), వైజాగ్, బి.రాజారావు (ఎమ్.వి.ఐ), జి.సృజన (ఎ.ఎమ్.వి.ఐ) మరియు శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి. ఎమ్.- ఎమ్.వి.సురేష్ పాల్గొన్నారు.

డి.టి.సి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను, రోడ్డు భద్రతల గురించి వివరించారు. అంతే కాక అర్హత కలిగిన శ్రీ చైతన్య విద్యా సంస్థల వారందరికీ 200 మందికి పైగా ూా=లు జారీ చేయడమైనది.

వేగం కన్నా ప్రాణం మిన్న అని, మితి మీరిన వేగంతో గమ్యాన్ని చేరుకోవాలనుకోవడం ప్రమాదాలకు దారి తీస్తుందని, అలాగే హెల్మెట్లు, సీట్ బెల్ట్ లు తప్పకుండా ధరించాలని, పరిమితిని మించిన ఆటోల్లో ప్రయాణించడం ప్రమాదకరమని, ఈ లను తీసుకున్న వారిని ఉద్దేశించి ఎ.హెచ్.ఖాన్ (రిటైర్డ్ ఆర్.టి.ఒ) గారు రహదారుల భద్రత, ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కల్పించారు.

సరికొత్త విద్యా విధానాలతో స్కూళ్ల విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న శ్రీచైతన్య స్కూల్ లో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు రవాణా శాఖ వారిని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్ర ఎ.జి.ఎమ్. - ఎమ్.వి.సురేష్ అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## ఉగ్రదాడికి బుద్ధి చెబుతాం

పేర్కొన్నారు. ఉగ్రదాడిని ఖండించిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉగ్రదాడి వెనుక ఉన్నవారు తప్పక శిక్ష అనుభవిస్తారన్నారు. భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని ప్రధాని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలపై పూర్తి నమ్మకముందని స్పష్టం చేశారు. దేశ రక్షణ, దేశ అభివృద్ధి కోసం ప్రాణాలు అర్పించిన అమరుల సేవలను ప్రతి క్షణం గుర్తించుకుంటామని అన్నారు. వీర సైనికుల త్యాగాలను ఏ మాత్రం వృథాగా పోనివ్వమన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని జరిపిన ఉగ్రదాడిని దేశమంతా కలిసికట్టుగా ఖండిస్తోంది. ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పాలని దేశ ప్రజలంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గురువారం జరిగిన ఈ ఆత్మాహుతి దాడిలో 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్(సీఆర్పీఎఫ్) జవాన్లు మృతి చెందారు. జవాన్ల మరణానికి సీఆర్పీఎఫ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది. మేము దీన్ని మర్చిపోం. మేము వారిని క్షమించం. పుల్వామా దాడిలో అమరులైన వారికి సెల్యూట్ చేస్తున్నాం. అమరులైన సోదరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం. ఈ హేయమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటాం అని ఉగ్రవాదులకు తీవ్ర హెచ్చరిక పంపింది. శంకుస్థాపన అనంతర జరిగిన సమావేశంలో పొరుగుదేశం పాకిస్థాన్ పేరు వెల్లడించకుండా ఆ దేశంపై తీవ్రంగా మండిపడ్డారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలంగా ఉంది, రోజూ వారీ ఖర్చుల కోసం అన్ని దేశాల చుట్టూ తిరుగుతోంది. దాన్నుంచి వచ్చిన నిరాశ మూలంగానే ఈ చర్యకు పాల్పడింది అని విమర్శించారు. భారత్‌కు కూడా అదే గతి పట్టించాలని పాక్ భావిస్తోందని, భారత్ మంచి దారిని ఎంచుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. భద్రతా బలగాలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎప్పుడు, ఎక్కడ, ఎలా స్పందించాలనుకుంటున్నారో పూర్తిగా మీ నిర్ణయానికే వదిలేస్తున్నాం. దానికి అన్ని అనుమతులు ఇస్తున్నాం... ఇదే భారత్ కొత్త విధానం అని స్పష్టం చేశారు. 130 కోట్ల మంది భారతీయులు దీటైన జవాబిస్తారని హెచ్చరించారు.

## పాక్‌ను ఒంటరి చేస్తాం

న్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో శుక్రవారం ప్రధాని నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌కు మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాను ఉపసంహరించుకోవాలని నిర్ణయించాం. ప్రపంచ వేదికపై పాక్‌ను ఏకాకి చేయడానికి విదేశాంగ శాఖ అన్ని చర్యలు తీసుకోనుంది. ఈ దారుణ ఘటన వెనక పాక్ హస్తమున్నట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం అని జైట్లీ అన్నారు. సైనికులపై దాడిని పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. భారత్‌ను రెచ్చగొడుతున్న పాక్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ ఘటనపై శనివారం అఖిలపక్షం నిర్వహిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### వీర జవాన్.. అమర్ రహే

దద్దరిల్లింది. పుల్వామా ఆత్మాహుతి దాడిలో అమరులైన జవాన్లకు అంజలి సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మిలటరీ అధికారులు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి రాజ్‌నాథ్, జమ్ము-కశ్మీర్ డీజీపీ దిల్బాగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అమరులకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు అర్పించారు. అంతేకాదు జవాన్ల శవపేటికలను భుజాలపై మోసి.. సైన్యం పట్ల తన కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు.

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

మారణకాండలో అమరులైన సైనికుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన సైనికులు త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు. పుల్వామా జిల్లా అవంతిపొరా పట్టణం సమీపంలోని లెత్‌పొరా వద్ద సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు గురువారం ఆత్మాహుతి దాడికి పాల్పడటంతో 43 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 20 మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిని తామే చేశామని పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ ప్రకటించుకుంది.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

విస్తరణపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో గత రెండు నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడినట్టయింది. కొత్త మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని రాజ్‌భవన్‌లో నిర్వహించనున్నారు. మరోవైపు కేబినెట్ కూర్పుపై భిన్నమైన ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటు చేయకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మహమూద్ అలీ మాత్రమే కేబినెట్‌లో ఉన్నారు. నిబంధనల ప్రకారం మరో 16 మందికి అవకాశముంది. అయితే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 16 మందినీ తీసుకోకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు కొంతమందిని మాత్రమే మంత్రివర్గంలోకి తీసుకుని మిగతా వారికి లోక్‌సభ ఎన్నికల తర్వాత చోటు కల్పించాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. కేబినెట్‌లో చోటు దక్కించునే విషయంలో కొందరు నేతల పేర్లు ఇప్పటికే ప్రచారంలో ఉన్నాయి. సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి లేదా జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రెడ్యానాయక్, కొప్పుల ఈశ్వర్, పద్మాదేవేందర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఈటల రాజేందర్, హరీశ్‌రావు, కేటీఆర్ తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి.

## ఏపీ డీఎస్సీ ఫలితాలు విడుదల

మ్యూజిక్, క్రాఫ్ట్ పోస్టులను తొలిసారిగా భర్తీ చేశామని మంత్రి గంటా తెలిపారు. పరీక్షలోని 136 అభ్యంతరాలను స్వీకరించామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మే 15న నియామక పత్రాలు అందజేయనున్నామని.. వారికి 10 రోజుల పాటు శిక్షణ ఇస్తామని చెప్పారు.

జగన్ ఉగ్రవాదికన్నా ప్రమాదకారి

రాజమహేంద్రవరం: వైకాపాలో చేరిన అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్‌పై రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. పార్టీ మారిన తర్వాత అవంతి శ్రీనివాస్ చేస్తున్న విమ ర్శలను ప్రజలు హర్షించరన్నారు. జగన్ ఉగ్రవాది కంటే ప్రమాదకారి, రాజకీయాల నుంచి బహిష్కరించాలన్న అవంతి.. ఇప్పుడాయన వద్దకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని కాపు మిత్ర అంటూ నెల రోజుల క్రితమే అవంతి పాలాభిషేకం చేశారని గుర్తు చేశారు. తాను ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లే ముందు చంద్రబాబుని ఒక్కమాట కూడా అనలేదని, కాంగ్రెస్‌లో మంత్రిగా ఉంటూనే చంద్రబాబు నా రోల్‌మోడల్ అని చెప్పానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వైకాపా ఇన్‌ఛార్జ్‌లుగా జగన్ సామాజికవర్గం వారే ఉన్నారని గంటా విమర్శించారు. అవంతి శ్రీనివాస్ కోసం భీమిలి టికెట్ వదులుకునేందుకు కూడా సిద్ధమయ్యానని వెల్లడించారు. 1999 నుంచి తాను ఎక్కడ కోరుకుంటే అక్కడ టికెట్ లభించిందని వివరించారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యే ఆమంచి, ఎంపీ అవంతి శ్రీనివాస్ వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఇద్దరు నేతలు పార్టీని వీడటంతో టీడీపీ నుంచి కౌంటర్లు మొదలయ్యాయి. నాలుగున్నరేళ్లు పార్టీలో కొనసాగి.. నమ్మక ద్రోహం చేశారంటూ మంత్రులు, నేతలు మండిపడుతున్నారు. తాజాగా అవంతి పార్టీ మారడంపై మంత్రి గంటా శ్రీనివాసరావు కాస్త ఘాటుగా స్పందించారు. గతంలో వైసీపీ విమర్శించిన నోటితోనే.. ఇప్పుడు పొగడ్తలా అంటూ మండిపడ్డారు. ఉగ్రవాది కంటే జగన్ ప్రమాదకారి.. రాజకీయాల నుంచి బహిష్కరించాలన్న అవంతి వైసీపీ చేరడం విడ్డూరంగా ఉందన్నారు గంటా, చంద్రబాబును కాపు మిత్ర అంటూ పొగడ్తలు కురిపించి పాలాభిషేకం చేసిన వ్యక్తి.. ఇప్పుడు విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తాను ప్రజారాజ్యంలోకి వెళ్లే ముందు చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదన్న మంత్రి.. కాంగ్రెస్ మంత్రిగా ఉంటూనే చంద్రబాబు తన రోల్ మోడల్ అని చెప్పానని గుర్తు చేశారు. పార్టీ మారిన తర్వాత అవంతి చేసిన విమర్శల్ని ప్రజలు హర్షించరన్నారు గంటా. భీమిలి టికెట్ కోసమే అవంతి పార్టీ మారారన్న ప్రచారంపై మంత్రి స్పందించారు. శ్రీనివాస్ కోసం తాను భీమిలి టికెట్ వదులుకునేందుకు సిద్ధమయ్యాయని చెప్పుకొచ్చారు. కులాల గురించి మాట్లాడే వైసీపీ.. 13 జిల్లాల పార్టీ ఇన్‌చార్జ్‌లంతా రెడ్డి సామాజికవర్గం వారిని ఎందుకు నియమించారని ప్రశ్నించారు.

## సబ్ సెంటర్లను ఇ-సబ్ సెంటర్లుగా మారుస్తున్నాము

కేంద్రాలు తదితర అంశాలపై సవివరంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేస్తున్న ఇ- సబ్ సెంటర్లలో మల్టీపారా డయాగ్నటిక్ ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రోగులకు టెలీ మెడిసిన్ ద్వారా డాక్టర్లు అందుబాటులో ఉంటారని, వీటికి సంబందించి ఏఎన్ఎమ్ లకు శిక్షణనివ్వడం జరిగిందన్నారు. అన్ని పి హెచ్ సిలు, 24/7 గంటలు పనిచేస్తాయని సరిపడా మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంత మండలాల్లో అన్ని పి హెచ్ సిలలోను అదనంగా డయాగ్నస్టిక్ సెంటర్లను పెట్టడం జరిగిందన్నారు. ప్రసవాలు తప్పనిసరిగా పి హెచ్ సిలలో జరిగేవిధంగా చూడాలని దానికి ఆశా, అంగన్వాడీ, ఏఎన్ఎమ్ లు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ వెళ్లి వైద్యపరీక్షలకు సంబందించిన కార్డులను ఇవ్వాలన్నారు. పి హెచ్ సీలలో రోగులే కాకుండా ఆరోగ్యవంతులు కూడా బిపి, సుగర్, స్క్రీనింగ్ తదితర టెస్టులను చేయించుకొనే విధంగా విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. మానసిక వ్యాధులకు సంబందించి డిప్రెషన్, మానసిక అనారోగ్యాలకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మెంటల్ హెల్త్ కేర్ విభాగాన్ని ఏర్పాటుచేయ నున్నట్లు తెలిపారు. నీనికి సంబందించి వైద్యాధికారులకు శిక్షణనివ్వడం జరిగిందన్నారు. చంద్రన్న చికిత్సకు సంబంధించి అన్ని రకాల వైద్యపరీక్షలు చేసేందుకు వైద్య సంచార వాహనం వస్తున్నట్లు ఒక రోజు ముందుగా ఆయా గ్రామాలలో దండోరా ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. తల్లి సురక్షా పథకంలో ఎన్టీఆర్ వైద్య సేవా 24/7 పి హెచ్ సిలలో సాధారణ ప్రసవాలకు రూ 8వేలు, సిజేరియన్ ఆపరేషన్ కు రూ 14,050/- రియంబర్స్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని పి హెచ్ సిలలోను పారిశుధ్యాన్ని మెరుగుపరచడం నిరంతర నీటిసౌకర్యాన్ని కలిగించాలన్నారు. ఏరాష్ట్రంలోను లేనివిధంగా ఆశా వర్కర్లకు మన రాష్ట్రంలో రూ.8500/- జీతబత్యాలను ఇవ్వడం జరుగుతందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1900 ఏ ఎన్ ఎమ్ లు, 1300 డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వాటన్నింటిని త్వరలో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 ప్రభుత్వ ఆసుపత్రులను అప్గ్రేడ్ చేసి బెడ్ల సంఖ్యను పెంచడం జరిగిందన్నారు. హైరిస్క్ ఉన్న గర్భిణీలను వారం రోజుల ముందుగానే ఆసుపత్రులలో జాయిన్ చేయడం ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించవచ్చునన్నారు. అన్నీ పి హెచ్ సిలు, సి హెచ్ సిలను అభివృద్ధి చేసి గ్రేడ్ ఎ కు తీసుకు రావల్సిందిగా వైద్యాధికారులకు స్పష్టం చేశారు.

# 24న భువనేశ్వరి అమ్మవారికి తొగరు చెట్టు పత్రితో అదివాసం



సబ్బవరం: మండలం, యాతపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న భువనేశ్వరి దేవి అమ్మవారికి ఫిబ్రవరి 24వ తేదీన అదివాస మహోత్సవాన్ని తొగరుచెట్టు పత్రితో నిర్వహించనున్నట్లు శ్రీ భువనేశ్వరీ దేవీ సంస్థాన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఓంకార రుషి తెలిపారు. ఫిబ్రవరి 24వ తేదీన అమ్మవారి దివ్య శిలా విగ్రహానికి తొగరు చెట్టు పత్రితో యదాతథంగా మంగళస్నానాలు, ఈ తొగరుచెట్టు పత్రితో ఆదివాస మహోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తొగరు చెట్టు పత్రితో క్రిమిరోగం నివారణ అవుతుందని సమస్త రోగాలకు నయం చేకూర్చుతుంది. దీని బెరడు పసుపు, ఎరుపు రంగు కలిగి ఉంటుంది. ఈ బెరడు రంగులు బట్టలకు ఎరుపు, పసుపు (పట్టా) ఉండడం వల్లే ఆ చెట్టుకు తొగరు అంటారు. కపము, వాత, తామర, చర్మరోగాలు హరిస్తాయి, స్త్రీల రోగాలకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని ఓంకార్ రుషి తెలిపారు. అలాగే భక్తులు పంచామృతాలు, చీర, కుంకుమ తెచ్చుకొని అమ్మవారికి సమర్పించి అమ్మ కృపకు పాత్రులు కాగలరని ఓంకార రుషి వివరించారు.

# ఎన్.యస్.టి.ఎల్ రోడ్ పనులు ప్రారంభించండి

- చంద్రనగర్ ఎర్రచెరువు, ఎల్లపువానిపాలెంలలో పర్యటన
- అన్ని చెరువులను గుర్తించి కరకట్టలు నిర్మించండి
- ఎన్.యస్.టి.ఎల్ రోడ్ ఆర్.డబ్ల్యు ఏ లతో మాటామంతి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ఎన్.యస్.టి.ఎల్ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటన సందర్భంగా శుక్రవారం ఆయన ఆరవజోన్ 66వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రానగర్ ఎర్ర చెరువు సందర్శించి చెరువును అభివృద్ధి చేయాలని ఇప్పటికే రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. అనంతరం ఎల్లపువానిపాలెంలో పర్యటించి ఖాళీ స్థలాలలో భవన నిర్మాణ వ్యర్థాలను డంప్ చేస్తున్నందున వాటిని చదును చేసి తొలగించాలని పేర్కొన్నారు. జోన్‌లోని అన్ని చెరువులను వాటి చుట్టూ కరకట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువులను రక్షించుకోవడంతో బాటు భూగర్భ జలాల స్థిరీకరణకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

తదుపరి ఎన్.యస్.టి.ఎల్ రోడ్ నుండి సింహాచలానికి వెళ్ళే రోడ్ వరకు అభివృద్ధిచేయాలని కోరారు. స్థానికుల అపోహలను తొలగిస్తూ 60 అడుగుల రహదారిని రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం నిర్మిస్తామని, ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు.

పర్యటనలో యస్.ఇ మరియన్న, ఇన్‌ఛార్జి ఆరవ జోన్ కమిషనర్ డా.లక్ష్మితులసి, ఇ.ఇ శ్యాంసన్ రాజు, ఏసిపి డి.శ్రీదేవి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపాతో ప్రజాసంక్షేమం సాధ్యం

**విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ**



ఆరిలోవః దుర్గానగర్‌లో శుక్రవారం రావాలి జగన్.. కావాలి జగన్.. అంటూ నవరత్నాలు ప్రచార కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలను స్వయంగా కలుసుకొని వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకుంటూ, నవరత్నాలుతో కూడిన కరపత్రాలను అందజేశారు. ప్రజలను ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని, వైస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రజా సంక్షేమం సాధ్యమని అన్నారు. ప్రజలు నీటి ఎద్దడితో అనేక ఇబ్బందులు పడటంతో ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వలన ఎలాంటి ప్రయోజనం లేదని వాపోయారు. ఇప్పటివరకు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో కానీ సీఎం కానీ తెలియజేసినట్లు కానీ , మాట్లాడినట్లు కానీ దాఖలాలు లేవని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయని ఇలాంటి ఎమ్మెల్యేకు బుద్ధి చెప్తామని అన్నారు.

కార్యక్రమంలో బూత్ కమీటీ వాసు , కెల్లా సత్యనారాయణ, బోణి శివరామకృష్ణ, సతి మందారెడ్డి, సుబ్బారెడ్డి, వాసు, అర్జున, పాపారావు ,శ్రీను, సాగారిక, వెంకట్, కాకర రాజు, డేవిడ్, లక్ష్మి, భూసమ్మ, మోహన్, సుజాత మరియు నాయకులు పాల్గొన్నారు.

# అమర జవానులకు నివాళి



మధురవాడ : దేశ రక్షణలో భాగంగానే ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 234 సీఆర్పీఎఫ్ బెటాలియన్‌ని బక్కన్నపాలెం ఏర్పాటు చేశారు .ఈ బెటాలియన్ ద్వరా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన అన్నవరం, చింతపల్లి, జీకే వీధి ,పాడేరు, పెదవలస, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణగా ఉన్నాయని ,ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లను అనుసంధానం చేస్తూ ఆరు కంపెనీలు పనిచేస్తున్నాయని బక్కన్నపాలెం సీఆర్పీఎఫ్ కమాండెంట్ ఆర్ ఎస్ బాలా పుర్కర్ తెలిపారు. శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ఎటు వంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలకు శాంతిభద్రతలు విఘాతం లేకుండా తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు .. అర్హులైన యువతీ యువకులను గుర్తించి ఆయా ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని తెలిపారు, ఇప్పటికే మా బెటాలియన్ ద్వారా స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బాలికలకు సైకిళ్ళు, వైద్య శిబిరాలు మొదలగు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా కాశ్మీర్లో అసువులు బాసిన అమర జవానులకు సిబ్బందితో కలిసి నివాళ్లర్పించారు, ఈ కార్యక్రమంలో 2వ కమాండెంట్ నరేష్ కుమార్ యాదవ్ , 2వ కమాండెంట్ ఆపరేషన్స్ నాసిం ఖాన్ , డిప్యూటీ కమాండెంట్ ఆర్. పి. శర్మ , మెడికల్ కమాండెంట్ యం. సాయి సింధు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి వెళ్లినా పార్టీకి నష్టం లేదు

రోలుగుంటః అనకాపల్లి ఎంపి అవంతి శ్రీనివాసరావు టీడీపీ వీడినప్పటికీ పార్టీకి ఎటువంటి నష్టం లేదని రోలుగుంట టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గుములూరు చంద్రమౌళి, సీనియర్ నాయకులు గండి సింహాద్రి అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అవంతి టీడీపీలోకి రావడం ఏ కార్యకర్తకు ఇష్టం లేదని, ఎటువంటి రాజకీయ అవగాహన లేని వ్యక్తి పార్టీలో ఉండటం మంచిది కాదన్నారు. కోటి మంది జగన్‌లు వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏమీ చేయలేరని చెప్పారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/17-18/290(ఎ)**

1. ఎన్‌డి(వి) వద్ద 01 సంవత్సరం పాటు ఎమ్‌వైఎస్ విభాగపు ఆర్‌సి ప్రాతిపదిక క్రింద స్టీమ్ పైపు లైన్లు మరియు సంబంధిత ఉపకరణముల మరమ్మతులకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 90,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. <u>ప్రి-బిడ్డు సమావేశం:</u> ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 20 ఫిబ్రవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 02 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0213/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# ప్రతీ పౌరుడు సైనికుడిలా పనిచేయాలి



ఆంధ్రవిశ్వకళాపరిషత్: దేశంలో ప్రతీ పౌరుడూ సైనికుడిలా పనిచేస్తూ దేశ రక్షణకు పునరంకితం కావాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. శ్రీనగర్‌లో జవాన్లపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఏయూలో కార్యక్రమం నిర్వహించారు. వర్సిటీ గాంధీ విగ్రహం ఎదురుగా మృతి చెందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆత్మార్పణ చేసిన సైనికుల కుటుంబాలకు దేశ ప్రజలు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఉగ్రవాదులు చొరబడకుండా ప్రతీ వ్యక్తి తనవంతు సహాయాన్ని అందించాలని సూచించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావుల్ల, ఆచార్య సి.హెచ్ రత్నం, పి.ఎస్ అవధాని, సుధాకర్, ఉజ్వల్ కుమార్ ఘటక్ , పరిశోధకులు, విద్యార్థులు, ఆచార్యులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత మార్పులను ఆకళింపు చేసుకోవాలి

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



ఆంధ్రవిశ్వకళాపరిషత్ : ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న సాంకేతికత, అభివృద్ధిని ఆకళింపు చేసుకుంటూ తమ నైపుణ్యాలను వృద్ధిచేసుకో వాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో హెచ్‌ఆర్‌ఎం విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు 'ఎమర్జింగ్ ఎనలిటిక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్' సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపు ణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం సాధ్యపడుతుందన్నారు.

రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి 44 చట్టాలు ఉన్నాయ న్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నేపధ్యంలో కార్మికులు నిత్యం పోటీని ఎదుర్కొంటున్నారు. సంపదను సృష్టించడం ఎంతో అవసరమన్నారు. కార్మికులు వేతనాలు పెంపును కోరుకుంటున్నారన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య కె.జాన్ మాట్లాడుతూ ఐఓటి టెక్నాలజీ వంటివి నేడు ఉపాధిపై సవాళ్లను విసురుతున్నాయన్నారు. ఆటోమేషన్ కారణంగా ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయన్నారు. సదస్సులో భాగంగా 5 టెక్నికల్ సెషన్స్, 35 పరిశోధన పత్రాలు సమర్పణ చేస్తామన్నారు. ఉద్యోగుల సామాజిక బధ్రతను పరిరక్షించడం ఎంతో అవసరమన్నారు.

సదస్సు అద్యక్షుడు ఆచార్య పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా, సంస్థాగతంగా ప్రగతి చూపడం ఎంతో అవసరమన్నారు. వ్యాపారంలో పోటీ తత్వం పెరుగుతోందన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లా డుతూ వాణిజ్య, వ్యాపార అభివృద్ధిలో హెచ్‌ఆర్ నిపుణులు కీలకంగా మారిపోతున్నారన్నారు. ఇటీవల కాలంగా మార్పులు శరవేగతంగా చోటుచేసుకుంటున్నాయన్నారు. నేటు యంత్రాలతో, మానవులు పోటీ పడాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్, ఎంబిఏ విద్యార్థులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/18-19/194**

1. ఒక సంవత్సర కాలం పాటు ఎమ్‌వైయు విభాగపు నేవల్ జెట్టీల వద్ద షోర్ సప్లై ఫెసిలిటీస్ యొక్క కార్యచరణ & నిర్వహణకై ఎలక్ట్రికల్ నిర్వహకులు మరియు సహకులు సేవలు అద్దె కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 93,300/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 07 మార్చి 19 (1230 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0210/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**


## నర్సీపట్నం ఎంపిడిఒగా సిహెచ్.చినబాబు

నర్సీపట్నం : నర్సీపట్నం ఎంపిడిఒగా సిహెచ్.చినబాబును నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా జెడ్పీ సిఈవో తూర్పుగోదావరి జిల్లాలో పని చేసి ఇక్కడకు బదిలీ చేశారు. ఇప్పటి వరకు నర్సీపట్నం ఎంపిడిఒగా ఎన్.జయమాధవి ఉన్నారు. ఆమెకు విజయనగరం బదిలీ అయింది.

**మున్సిపల్ కమిషనర్‌గా**

## సింహాచలం బాధ్యతలు

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా పి.సింహాచలం బాధ్యతలు స్వీకరించారు. జివిఎంసిలో పని చేస్తున్నఆయన్ను యలమంచిలి కమిషనర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ బాకూరి ప్రసాదరాజును తూర్పుగోదావరి జిల్లా తుని మున్సిపాలిటీకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై సత్వరం స్పందిస్తానన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తానన్నారు.

# తోపుడుబండ్ల వర్తకులకు అండగా ఉంటా

**సీఎం సహాయ నిధినుంచి రూ. లక్ష మంజూరు**



విశాఖపట్నం : మవ్వల కరుణాకర్ అనే నిరుపేద తోపుడుబండి వర్తకుని శస్త్ర చికిత్సకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్ఓసీలను శుక్రవారం కరుణాకర్‌కు అందజేశారు. నిరుపేద అయిన కరుణాకర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో తోపుడు బండిపై చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. అకస్మాత్తుగా అనారోగ్యం బారినపడి నడవలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయాడు. వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో ఏం చేయాలో? తెలియక ఆ నిరుపేద కుటుంబం తల్లడిల్లి పోయింది. ఆసుపత్రి ఖర్చులు, మందులు ఖర్చులు, శస్త్ర చికిత్స తలుచుకుని తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కరుణాకర్ దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష రూపాయలు మంజూరు చేయించారు. వైద్యం, మందుల ఖర్చులకు అందోళన చెందవద్దని అండగా వుంటామని భరోసా ఇచ్చారు.

తోపుడుబండ్ల వర్తకులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మీ కుటుంబంలో ఎవరూ కలత చెందవద్దని, ఒక్క ఫోన్ కాల్ చేస్తే అన్ని మందుల ఖర్చులూ తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు. దాసరి దుర్గారెడ్డి, దాసరి కనక మహాలక్ష్మి, అల్లిపిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

e-T-SrDME-WAT-96-2019

[illegible]

₹ 27.21.87.878.10.

₹ 15,10,900/-

₹ 11,800/-

14.03.2019న 1530 గంటలకు.

[illegible] http://www.ireps.gov.in [illegible]

PR-479/J/18-19



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/203**

1. ఎన్‌డి(వి) వద్ద సిఎస్ఎఫ్ఓ విభాగము కొరకు డిజిటల్ విహెచ్‌ఎఫ్ రిఫీటర్లు 03 నెం.లు ఏర్పాటుకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 25,400/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. <u>ప్రి-బిడ్డు సమావేశం:</u> ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 25 ఫిబ్రవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 09 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0211/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: ఎంపిపి

- సర్వసభ్య సమావేశానికి హాజరు కాని వారిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు - వైద్య ఆరోగ్య, ఫారెస్ట్, ఎక్సైజ్, హార్టికల్చర్‌తో పాటు హాజరు కాని 18 శాఖల అధికారులు


విధుల్లోకి చేరిన ఎంపిడిఒ చినబాబు

నర్సీపట్నం : మండలంలో నీటి ఎద్దడి నివారణ సమస్య పరిష్కారానికి కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గత సమావేశం లోని తీర్మానాలు అమలు తీరుపై అధికారులు స్పందించాలన్నారు. హాజరు కాని శాఖలపై ఆరా తీశారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఎంపిడిఒ చినబాబు శాఖల పనితీరు పురోగతిపై క్షుణ్ణంగా పర్యవేక్షణ జరిపారు. ఐసిడిఎస్, ఐకెపి, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, పిఆర్, హౌసింగ్, విద్యాశాఖ అధికారులు మాత్రమే హాజరయ్యారు. వారు సైతం ప్రగతి నివేదికలు సమర్పించలేదు. 2018-2019 అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా అధికులుగా హాజరైన ఎంపిటిసిలు ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖచ్చితంగా సమయపాలన, సమన్వయం పనిలో వేగం అన్ని శాఖల అధికారులకు ఉండాలన్నారు. ప్రతీశాఖకు పలు సూచనలు చేశారు. నీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత, నిధుల లభ్యతపై ఆరా తీశారు. ఎన్నికలు నియమావళికి లోబడి అభివృద్ధి, సంక్షేమ పథకాలు త్వరగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయాలని సూచించారు. నేడు నీలంపేట, గుందొరపాలెం, వేములపూడిలో ప్రారంభోత్సవాలకు ఎంపిటిసిలు సన్నద్ధం అయ్యారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సువర్ణలత, డిప్యూటి తహాశీల్దార్ శేఖర్, సిడిపిఒశ్రీకళ,ఎంపిటిసిలురాంప్రసాద్, అరుణకుమారి, రాముశివలక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ సుకల రమణమ్మ

## పరవాడ నూతన ఎంపీడీవోగా శ్రీనువాసురావు



పరవాడ: పరవాడ నూతన ఎంపిడిఒగా శ్రీనువాసురావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విజయనగరంజిల్లా ఎల్.కోట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. బదిలీ స్వీకరించిన శ్రీనువాసురావుకు పంచాయితీ అధికారులు, అర్ డబ్ల్యాయస్ అదికార్లు, ఇంజినేరింగ్ అదికార్లు మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము ఆ యన విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వసంక్షేమపథకాలు లబ్దిదార్లుఅందరికీ అందేలాకృషిచేయడంతోపాటు, గ్రామాలఅబివృద్దికిపాటుపడుతాను అని అయనతెలిపారు.ఇప్పటివరకు ఇక్కడవిదులు నిర్వర్తించిన కరుణాకుమారి శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్ళారు.

## పాఠశాల విద్యార్ధులకు గీతం న్యాయకళాశాల అవగాహన శిబిరం

విశాఖపట్నం : స్థానిక ఎండాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో విద్యార్ధులకు న్యాయ అంశాల పై ప్రత్యేక అవగాహనా శిభిరాన్ని నిర్వహించారు. గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ ప్రాధిమిక విద్య, బాలల హక్కులు, విద్యా, ఆరోగ్య హక్కులను అమె వివరించారు.రక్షిత మంచినీరు, ప్రాధిమిక ఆరోగ్యం వంటివి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దాతలు ప్రోత్సహిస్తే పేద విద్యార్థులకు ప్రయోజనం



అచ్యుతాపురం : ప్రభుత్వ పాఠశాలలను దాతలు ప్రోత్సహిస్తే పేద విద్యార్ధులకు ప్రయోజనం చేకూరుతుందని దోసూరు స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని మాలతి అన్నారు. శుక్రవారం హెల్పింగ్ హ్యాండ్ మినస్ట్రీ ఫౌండర్ డేవిడ్ (ఎన్‌అర్‌ఐ ) తన సొంత నిధులతో మెగాఫోన్ ఆమె చేతులు మీదగా మడుతూరు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయిని హేమలతకు అందజేసారు. ఈ సందర్భంగా ఎన్ అర్ ఐ డేవిడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత అందిస్తే విద్యతో పాటు అని రంగాలలో రాణిస్తారని సిఆర్‌పి రవి చెప్పడంతో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నానన్నారు. అనంతరం సి ఆర్ పి రవి మాట్లాడతూ సమాజ నిర్మాణంలో విద్యదే అగ్రస్థానమని ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు .గతంలో కూడ డేవిడ్ తన సొంత నిధులతో దోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు 2 జతల యూనిఫాం లను అందజేయడం జరిగిందన్నారు.

## నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ శంకరరావు బాధ్యతలు స్వీకరణ

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జె.సురేంద్ర తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం కమిషనర్‌గా బదిలీ అయ్యారు. బబ్బిలి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న శంకరరావును నర్సీపట్నం కమిషనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శంకరరావును మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రుత్తల చిన రమణ, కౌన్సిలర్లు రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.

కావలెను
MATHS FACULTY
VI th X th Class
Evining 6 to 8 PM
TPT Colony,
Seethammadhara
Visakhapatnam - 13
9182876798

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.592/2018**

Between:
Attili Naga Swetha ..... Plaintiff
And
1.M/s. Sun & Sea beach Flat Owners (B&C) Association, Rep. by its Secretary
2.M/s.SGK Constructions ... Defendants

**SUMMONS**

To, **DEFENDANT No.2**
**M/s. SGK Constructions,**
Dwaraka Nagar,
Visakhapatnam.

Please take notice that above named plaintiff has instituted the above suit against you for seeking permanent injunction and the matter stands posted to **27-02-2019** for your appearance.You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-02-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)

**B. RAJYA LAKSHMI**
Advocate
Visakhapatnam.
**Ph : 9290442757**

## నేడు ఆన్‌లైన్ వినియోగదారుల సమస్యలు పరిష్కార మార్గాలు శిక్షణ

విశాఖపట్నం : 'ఆన్‌లైన్ వినియోగదారుల సమస్యలు-పరిష్కార మార్గాలు' అంశంపై జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు సెట్విస్ సమావేశం హాలులో సదస్సు జరుగుతుందని సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాంద్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారుల విజయాలు, తాజా ప్రభుత్వ ఉత్తర్వులు, ప్యాకేజీ కమోడిటీస్, పెట్రోలు బంకుల్లో మోసాలు, బంగారు దుకాణాల్లో తూనికల్లో తేడాలు తదితర అంశాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వివాదాల ప్రత్యామ్నాయ పరిష్కార పరిష్కారాల వేదికలు, తూనికలు-కొలతల శాఖ సేవలు తదితర అంశాలు గురించి సమావేశంలో శిక్షణ జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలోని వినియోగదారుల సంఘాలు లేని మండలాల్లో సంఘాలు ఏర్పాటు, సంఘాలు ఉండీ చతికపడ్డ సంఘాలను చైతన్యపరచడం, వినియోగదారుల ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాలకు జిల్లాలోని వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. వివరాలకు 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆ ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు.

## పీసీసీ కార్యదర్శిగా తోట దుర్గారావు



విశాఖపట్నం : పీసీసీ కార్యదర్శిగా తోట దుర్గారావు. నగర పాలక సంస్థ 13వ వార్డు మధురానగర్‌కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోట దుర్గారావును పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు సిఫారసు మేరకు పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దుర్గారావు మాట్లాడుతూ జరబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రజలకు జవాబుదారీగా ఉంటానని వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుని తద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిలో నియమించడానికి కృషి చేసిన ద్రోణంరాజు శ్రీనివాసరావుగారికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారికి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావుకు, నియమించిన రఘువీరారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారినమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ పురోభివృద్ధికి పాటుపడతానన్నారు. సమావేశంలో నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'బడికొస్తా' సైకిళ్ల పంపిణీ

విజయనగరం : బాలికల్లో ఆత్మవిశ్వాసం, చదువుకోవాలనే ఆసక్తి కల్పించడానికే బడికొస్తా పథకం ద్వారా విద్యార్థినులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థినులకు బడికొస్తా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మీసాల గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో 8, 9వ తరగతి చదివే లక్షా 90వేల మంది ఆడపిల్లలకు తెలుగుదేశం ప్రభుత్వం సైకిళ్లను పంపిణీ చేస్తుందన్నారు. బాలికలకు భరోసా కల్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌళిక సదుపాయాలను కల్పించిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందిస్తూ, డిజిటల్ తరగతులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ప్రభుత్వ పాఠశాలలకు తన నిధులు ద్వారా బెంచీలు, ఆటవస్తువులను సరఫరా చేశారన్నారు. పురపాలక పరిధిలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, వారికి ఉదయం, సాయంత్రం పురపాలక నిధులు నుండి అల్పాహారం కూడా అందజేస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధికంగా 10/10 గ్రేడ్‌లను సాధిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొర్నాన రాజ్యలక్ష్మి, మైలపల్లి పైడిరాజు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం : వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార ప్రాంతం మురళీ నగర్ వద్ద నున్న బృందావన్ పార్క్ లో వ్యాయమ సాల పరికరాలను ను శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ కనీసం 18 64 ఏళ్ల మధ్య వయస్కులు వారానికి కనీసం 150 నిమిషాల పాటు ఓ మోస్తరు తీవ్రత ఉండే గుండె సంబంధిత వ్యాయామాలు చేస్తే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయని ,వైద్య పరమైన సమస్యలేని వారికి ఈ మాత్రం వ్యాయామం సరిపోతుందని, ఇందులో సగం కాలం అంటే వారానికి 75 నిమిషాలపాటు కొంచెం శ్రమతో కూడిన వ్యాయామం చేసినా మంచిది అని పేర్కొన్నారు. వ్యాయామం జాబితాలో వేగంగా నడవడం, ఎత్తుపల్లాలు పెద్దగా లేని చోట సైక్లింగ్, ఇంకొకరితో కలిసి టెన్నిస్ ఆడటం వంటివి ఉంటే.. శ్రమతో కూడిన వ్యాయామం జాబితాలో జాగింగ్, పరుగులు, ఈత, ఎత్తుపల్లాలను అధిగమిస్తూ సైక్లింగ్ చేయడం, బాస్కెట్ బాల్, సింగిల్‌గా టెన్నిస్ ఆడటం మరియు వీటితోపాటు శక్తిని పెంచే వ్యాయామాలు ఒకటిరెండు చేయాలన్నారు. అరవై ఏళ్లు పైబడినవారు మరింత ఎక్కువకాలం ఎక్సర్ సైజులు చేయడం మేలని ఈసందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఇందులో పొందు పరిచిన వ్యాయామ శాలలో వ్యాయామ పరికరాలు ద్వారా వృద్ధులకు ,మహిళలకు ఎంతో దోహద పడతాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. 86 .50 లక్షల జీవీఎంసీ నిధులతో జోన్ -4 పరిది 13 ప్రాంతల్లో వ్యాయమ పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని జీవీఎంసీ పి.ఎల్ .ఎన్.సిఈ. ఈ మెహర్ బాబా వివరించారు.

ఈ కార్యక్రములో వర్క్స్ ఎ .ఈ .ఈశ్వర్ గుప్తా , బృందావన్ పార్క్ రెసిడెన్స్ అశోషియేషన్ అద్యక్షులు డి.సాయి బాబా, కార్యదర్శి జి.మురళి, కోశాధికారి రావేంద్ర, సహాయక కార్యదర్శి చంద్ర మోహన్ బిజేపి 39 వ వార్డు అద్యక్షుడు సనపల రామ కృష్ణ, వార్డు కార్యదర్శి ఎస్.మోహన్ రావు, దళిత మోర్చా వార్డు కార్యదర్శి సి.హెచ్ కళ్యాణి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# లేఅవుట్, నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు

## జేడీ వెంకటసుబ్బయ్య



విజయనగరం : ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులను అత్యంత సులువుగా పొందవచ్చునని మున్సిపల్ డైరెక్టరేట్ టౌన్‌ప్లానింగ్ విభాగం జాయింట్ డైరెక్టర్ ఎం.వెంకటసుబ్బయ్య చెప్పారు. మున్సిపల్ పరిపాలన విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని పురపాలక సంఘాల పరిధిలో గల లైసెన్స్‌డ్ టౌన్ సర్వేయర్లు, బిల్డింగ్ నిర్మాణ ఇంజనీర్లు, నాలుగు పురపాలక సంఘాల పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఆన్‌లైన్ అప్లికేషన్స్‌పై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం పట్టణంలోని బాలాజీ ఇంటర్నేషనల్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించారు. భవన నిర్మాణాలు, అపార్టుమెంట్ నిర్మాణాలు, బిపిఎస్ అనుమతులు, లేఅవుట్ ప్లాన్‌లు ఇతర అంశాలకు సంబంధించి రియల్‌టైమ్ గవర్నెన్ విభాగానికి అనేక ఫిర్యాదులు ఆయా వర్గాల నుండి వస్తున్న నేపథ్యంలో ఆన్‌లైన్‌లో అత్యంత సులువుగా ఇంటినుండే వారి అభ్యర్ధనను నమోదు చేసుకునే మెళకువలను ఈ సమావేశంలో తెలియజేశారు. లేఅవుట్ అనుమతులు, మ్యూటేషన్, ఇన్‌కార్పొరేషన్, పట్టణ ప్రణాళికా విభాగంలో పురపాలక శాఖ ఇటీవల తీసుకువచ్చిన నూతన విధానాలను ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగంలోని వివిధ వర్గాలకు చెందినవారికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డాక్యుమెంట్లు, లేఅవుట్ ప్లాన్, అందుకు సంబంధించిన ఫీజు, ఇతర అంశాలను సక్రమంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే ఆటోమెటిక్ స్క్రూటినీ పూర్తిచేసుకుని అనుమతులు వాటంతట అవే వస్తాయని చెప్పారు. గతంలో మాదిరిగా వివిధ పత్రాలు, దరఖాస్తులు కార్యాలయంలో అందించాల్సిన పనిలేదని, అనుమతి వచ్చింది లేనిది పట్టణ ప్లానింగ్ కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదన్నారు. ఇందువల్ల కాలంతో పాటు ఇతర అంశాలు కలసివస్తాయని చెప్పారు. ఆన్‌లైన్‌లో అనుమతులు వచ్చిన తరువాత బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టవచ్చునన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతిపొందినవారి లేఅవుట్‌లను, నిర్మాణాలను పరిశీలిస్తారని చెప్పారు. ఎక్కడైనా చిన్నచిన్న తేడాలు ఉంటే వాటిని గుర్తించి ఏవిధంగా సవరించుకోవచ్చునో నిబంధనల మేరకు ఆయా నిర్మాణరంగ సంస్థలకు, వ్యక్తులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సర్వేయర్లు, ఇంజనీర్ల సందేహాలను జేడీ వెంకటసుబ్బయ్య నివృత్తి చేశారు. ఇప్పటి వరకు 8 జిల్లాల్లో ఈ సమావేశాలు జరిగాయని, శనివారం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ వై.పాండురంగ నాయకులు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.జయరామ్, విజయనగరం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, శోభన్‌బాబు, హరిదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సింహగర్జన సభకు అందరూ తరలిరావాలి

## పెందుర్తి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అథీప్‌రాజ్



సబ్బవరం : ఏలూరు రేపు 17వ తేదీన జరగబోయే బిసి సింహగర్జన సభకు వైసిపి నేతలు, కార్యకర్తలు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.అథీప్‌రాజ్ మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంలో శుక్రవారం వైసిపి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెందుర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అథీప్‌రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అథీప్‌రాజ్ మాట్లాడుతూ 17వ తేదీన జరుగబోయే బిసి సింహగర్జన సభ నియోజకవర్గ స్థాయి నాయకులు , కార్యకర్తలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చకుండా నేడు ఎన్నికలు వస్తున్న తరుణంలో ప్రజలకు హామీలు ఇస్తున్నారన్నారు. బిసిలకే కాకుండా అన్ని కులాలకు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా మరలా హామీలిస్తున్నారని విమర్శించారు.అనంతరం బిసి గర్జన పోస్టర్‌ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, వనం అచ్చెం నాయుడు,కొటాన వెంకటరమణ, వడ్డాది అప్పలరాజు, కె. రాజు, సబ్బవరం సత్యనారాయణ(బుజ్జి) నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళ వైద్యానికి వాసుపల్లి బరోసా



విశాఖపట్నం: బేతా మంగ లక్ష్మి అనే నిరుపేద మహిళ వైద్యానికిని.. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లక్షా 25 వేల రూపాయలు మంజూరు చేయించారు. 23 వ వార్డు ఏవిఎన్ కాలేజ్ సమీపంలో ఉంటున్న మంగ లక్ష్మి అనారోగ్యం బారిన పడింది. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం మందులు ఖర్చులు భారంగా మారాయి. ఆ నిరుపేద కుటుంబం దయనీయ పరిస్థితి గురించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్షా 25 వేల రూపాయలు మంజూరు చేయించి దీనికి సంబంధించిన పత్రాలను ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేశారు విశాఖ దక్షిణం, 23వ వార్డు, ఏవిఎన్ కాలేజీ వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అదికారులకు ఆదేశాలు జారీ చేశారు వార్డ్ అధ్యక్షుడు బంగారు రవిశంకర్, కేదారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న భీమా పంపిణి



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 15వ వార్డు రెల్లివీధిలో ఇటీవల మరణించిన కుప్పిల సురేష్‌కి రాష్ట్రప్రభుత్వం నుండి చంద్రన్న బీమా పథకం ద్వారా ముప్పయి వేల రూపాయలు మంజూరు అయిందని ఇతని భార్య మరియు నామిని అయినటువంటి కుప్పిల పద్మకి ముందస్తుగాను ప్రభుత్వ నియమావళి ప్రకారం ఐదు వేలు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, చంద్రన్న బీమా మిత్ర పోతిన.వెంకట లక్ష్మిలు అందజేసారు. ఈ సందర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా. నూకరాజు మాట్లాడుతూ పేద బడుగు వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు.

వీటిలో చంద్రన్నభీమా చంద్రన్న పెళ్ళికానుక, ఒంటరి మహిళలకు ఫించన్లు, ఎన్టీఆర్ వైద్యసేవలు తదితర పథకాలు ద్వారా ప్రతీ పేదవారి గుండెల్లో చంద్రబాబు స్థిర స్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతీఒక్కరూ చంద్రన్నభీమా చెయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు చురకల, రమణ, కుప్పల.దుర్గ, గూడుపు.రాజు, గిడుతూరి. శ్రీని వాసరావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పొలి రాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పెట్టుబడిసాయం అందించే అన్నదాత సుఖీభవ కార్యక్రమము ప్రవేశపెట్టిన సందర్భంగా కోవూరు తాలుకా ఆఫీస్ సెంటర్లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పుష్పాభిషేకం చేస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మరియు తెలుగురైతు నాయకులు.

## పెద్దాపురం సబ్‌జైల్ ఆకస్మిక తనిఖీ



పెద్దాపురం: జిల్లా సబ్‌జైళ్ళ అధికారి ఎం. తిరుపాల్ శుక్రవారం ఉదయం పెద్దాపురం సబ్‌జైలుని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన విజయభాను రిపోర్టర్‌తో మాట్లాడుతూ పెద్దాపురం సబ్‌జైల్ చాలాపరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, ప్రశాంత వాతావరణం కలిగి ఉందని అన్నారు. ఖైదీలకు ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ ద్వారా త్రాగునీరు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం సరఫరా చేయబడుచేన్నదని తెలిపారు. వారానికి రెండు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అత్యవసర కేసుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఖైదీలకు న్యాయ సహాయం ప్రభుత్వం తరుపున అందచేయడం జరుగుతందని జిల్లా సబ్ జైళ్ళ అధికారి తిరుపాల్ తెలిపారు. పెద్దాపురం సబ్‌జైల్‌పై ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ తనిఖీలలో హెడ్ వార్డర్ కె.వి.వి.ఎన్ గంగాధర్, వార్డర్ ఎన్ ఈశ్వర్, వార్డర్ ఎస్.డి. నాగేంధ్రర్ పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ జవాన్లకు నివాళులర్పిస్తున్న జనసేన సైనికులు



ములగాడ: జమ్మూ కాశ్మీర్ లో గురువారం జరిగిన సీఆర్పీఎఫ్ జవాన్‌ల పై పుల్వామా ఉగ్రవాదులు దాడికి పాల్పడి విషయం తెలిసిందే ఈ ఉగ్రవాద దాడుల్లో సిఆర్పిఎఫ్ జవాన్లు 40 మందిక పైగా ప్రాణాలు కోల్పోయి మరి కొందరు జవాన్లు గాయపడ్డారు ఇలాంటి దాడులు ఖండిస్తూ జవాన్లు ఆత్మకు శాంతి కలగాలని గాజువాక జింక్ గేటు వద్ద శుక్రవారం సాయంత్రం జనసేన కార్యాలయం దగ్గర జనసేన నాయకులు పిలా రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన సైనికులు అంతా కొంతసేపు మౌనం పాటించి కొవ్వొత్తులు వెలిగిస్తూ జోహార్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ జింక్ గేటు నుండి గాజువాక డిపో వరకు ర్యాలీ చేశారు అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్క భారతీయుడికి చాలా బాధను కలిగించిందని ఈ దాడిని ఖండిస్తూ ప్రభుత్వం ఉగ్రవాదులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబాలకు జనసేన సైనికులు నుంచి ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నామని చనిపోయిన జవాన్లు కుటుంబాలకు ప్రభుత్వ దైర్యంగా ఉండి వారికి అండగా నిలబడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పీకే నాయుడు ప్రశాంతి అర్జున్ కర్ణం రాజు కోట శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మహిళా నిర్బంధంపై కేసు నమోదు


మధురవాడ: పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళను నిర్బంధించిన వారిపై కేసు నమోదుచేసినట్టు సిఐ పి.సూర్య నారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆరిలోవ ప్రాంతానికి చెందిన భార్యాభర్తలు ఉమామహేశ్వరి, దుర్గాప్రసాద్‌లు చిత్తూ కాగితాలు ఏరుకొని జీవనం సాగించేవారు, వీరిద్దరూ కొద్దీ రోజుల క్రితం మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన వీరయ్య వద్ద రూ.30 వేలు నగదు అప్పుగా తీసుకొన్నారు అనంతరం భార్యాభర్తలు విడిపోయారు. రొండు రోజుల కిందట మహేశ్వరీ కేటరింగ్ పనులకుగాను మధురవాడ సాయిరాం కాలనీకి వొచ్చింది విషయం తెలుసుకొన్న వీరయ్య మహేశ్వరిని తన ఇంటికి తీసుకువెళ్లి నగదు ఇవ్వాలని నిర్బంధించాడు, ఆమె సహచర సిబ్బంది పోలీసులకు సమాచారం అందించటంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆమె వద్ద పిర్యాదు స్వీకరించి విడిపించి వీరయ్య పై కేసు నమోదు చేసి ఎస్ ఐ హరికృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## విశాఖ జూకి హల్‌చల్ చేసిన చిరుత



మధురవాడ: విశాఖపట్నం ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలకు శుక్రవారం తెల్లవారుజామున చిరుతను తీసుకువచ్చారు, గత వారం రోజులుగా తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం మండలం బులుసుకూరు గ్రామంలో హల్ చల్ చేసిన చిరుతను కాకినాడ విభాగం ఫారెస్ట్ అధికారులు బంధించి విశాఖ జూకు తరలించినట్లు జూ క్యూరేటర్ యశోద భాయ్ ఒక ప్రకటనలో తెలిపారు, చిరుతను జూ పర్యవేక్షక కేంద్రంలో వుంచినట్లు తెలిపారు.

## భీమిలి తహశీల్దార్‌గా కళ్యాణ చక్రవర్తి



భీమునిపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపేద్యంలో టి .కళ్యాణ చక్రవర్తి భీమిలి తహశీల్దార్‌గా శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి బదిలీ వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ గంగాధరరావు విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్ళారు. రెండు రోజులకు క్రితం పి. అమల తహశీల్దార్‌గా విదులు నిర్వహించారు. మళ్లీ బదిలీ జరగడంతో ఆమే జివిఎంసి కీ బదిలీ కాగా. భీమిలి నూతన తహశీల్దార్ తల్లం. కళ్యాణ చక్రవర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## పోలింగు బూత్‌ల పరిశీలనలో పోలీసు యంత్రాంగం

పెద్దాపురం: పెద్దాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోగల 98 పోలింగ్ బూత్‌లను పెద్దాపురం సిఐ యువకుమార్, ఎస్.ఐ. కృష్ణభగవాన్ గురువారం తనిఖీ చేసినట్లు సిఐ యువకుమార్ తెలిపారు. బూత్‌ల పరిరక్షణకు ప్రహారీగోడ, రహదార్లు, కరెంటు సదుపాయం పరిసరాలలో శాంతిభద్రతలు, త్రాగునీరు సదుపాయం మొదలగు ఎన్నికల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు సదుపాయలను పరిశీలించినట్లు సిఐ యువకుమార్ తెలిపారు. మరల త్వరలో ఎంఆర్‌ఒతో కలిసి పోలింగ్ బూత్‌లను పరిశీలించి సమస్యాత్మకమైన వాటినిగుర్తించి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సిఐ యువకుమార్ తెలిపారు.

## గాజువాక నుండి జనసేన పార్టీ తరపున చింతలపూడి దరఖాస్తు

పెదగంట్యాడ : 2019 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించేందుకు దరఖాస్తులను కోరింది. దీనిలో భాగంగా గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు గాజువాక ప్రధమ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య దరఖాస్తులు చేసేందుకు సిద్దమయ్యారు. విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మాదాసు గంగాధర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీకి చింతలపూడి వెంకటరామయ్య దరఖాస్తులను అందజేశారు.

## సోంత గూడు కల్పించడమే టిడిపి ద్యేయం



పరవాడ: జివియంసి 56వ వార్డు పరిధిలో గల మంత్రిపాలెంలో పిఎంఎవై, ఎన్టీఅర్ గృహ సముదాయంలో 430 మంది లబ్దిదార్లుకు ప్రోసిడింగ్ పత్రాలును శుక్రవారము అందజేసారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా స్దానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హజరై అయన చేతులు మీదగా లబ్దిదార్లుకు అందజేసారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రతిపేదవాడికి సోంతఇల్లు కల్పించడమే తెలుగుదేశం పార్టి ద్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రౌతుశ్రీనువాసురావు, మంత్రిపాలెం మాజీ సర్పంచ్ జగ్రిపోతుల అప్పారావు, అటవీశాఖ డైరక్టర్ మాదంశెట్టి నీలబాబు మరియు వివిదశాఖల అదికార్లు తథితర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాఖపట్నం: ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రయత్నం చేస్తే కఠిన శిక్షలకు గురి కావాల్సి ఉంటుందని ఏసీపీ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దువ్వాడ స్టేషన్ పరిధిలో ఉన్న 53,54,56,57,58 వార్డు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సమావేశంలో ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఈ సమావేవం నిర్వహించామన్నారు. ఎన్నికల సమయంలో ఎవరూ గుమిగూడి ఉండరాదని, పోలింగ్ కేంద్రాలకు అరకిలో మీటరు ఉండాలని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ కిషోర్, వివిధ వార్డుల నాయకులు పాల్గొన్నారు.

# చిట్టివలస జ్యూట్ మిల్ తెరిపించాలని పాదయాత్ర



భీమునిపట్నం: తగరపువలస చిట్టివలస జ్యూట్ మిల్ వెంటనే తెరిపించాలని సి.ఐ.టి.యు, జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం చిట్టివలస సిటు కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర. తగరపువలస జంక్షనులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ఆనందపురం, మధురవాడ మీదుగా విశాఖ కలక్టరేట్ వరకూ సాగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ చిట్టివలస జ్యూట్ మిల్లు మూతపడి పదేళ్లు అయినను ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా బాధాకరమని అన్నారు. ఎన్నిసార్లు అధికారులతో చెప్పినా నాయకులు పట్టించుకోకుండా ఉంటున్నారని. మిల్లు మూతపడిన పది సంవత్సరాల్లో ఆకలి మంటలతో అనేక మంది కార్మికులు కన్నుమూశారన్నారు.ఒక పరిశ్రమను మూసి వేయడాన్ని కార్మికులకు ఉరి శిక్షతో సమానమని ఇదిలా ఉంటే స్థానిక మంత్రి గంటా.శ్రీనివాసరావు. మూతపడిన మిల్లును తెరిపించక పోగా.మిల్లు ఆస్తులను అమ్ముకునేందుకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ జిల్లాలో తాజాగా కొత్త పరిశ్రమల కోసం శంఖు స్థాపనలు చేశారని, వాటిల్లో సగం మంది జ్యూట్ కార్మికుల కైనా ఉపాధి కల్పించగలరా అని ప్రశ్నించారు. అందువలన ఇప్పుడైనా ప్రభుత్వం జ్యూట్ మిల్లును వెంటనే తెరిపించి, కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వర రావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి లోకనాథం, సి.పి.ఎం.కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, అధ్యక్షులు ఎస్.అప్పలనాయుడు, డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి,మండల కార్యదర్శి రవ్వ.నర్సింగరావు,భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు అలీవర్ రాయ్,జనసైనకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగవంశీలను బిసి.డి నుండి బిసి.ఎ కి మార్చాలి



భీమునిపట్నం: భీమిలిలో గల అతిధి రెస్టారెంట్‌లో శుక్రవారం భీమిలీ నియోజక వర్గం, విశాఖలో గల నాగవంశీలు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు దేశం ప్రభుత్వం 2009, 2014 ఎన్నికల మేనిఫెస్టోలో నాగవంశీలను బిసి.డి నుండి బిసి. ఎ లో చేర్చుస్తామని అన్నారని, ఇంత వరకు చేర్చలేదని నాగవంశీ నాయుకులు అన్నారు.

ఈ సమస్యను వెంటనే పరిష్కారం చెయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కె.రామానాయుడు, ఆర్ కన్నారావు, చిలకా నరసింగరావు, ఎస్ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బాసటగా నిలుద్దాం

– డా॥ కె. హరిబాబు



విశాఖపట్నం: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ నిధుల నుంచి ఆలిమ్ కో వారి సహకారంతో జడ్‌పి హాలునందు దివ్యాంగులకు ఉపకరణములు వీల్‌చైర్లు, ట్రైసెకిల్స్, క్లచ్చస్, బ్యాటరీ సైకిల్స్ క్యాలిపర్స్, స్మార్ట్‌ఫోన్‌లు, వాకింగ్ స్టిక్స్ మొదలగునవి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపి డాక్టర్ కె. హరిబాబు జ్యోతి ప్రజ్వాలనుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తు ప్రధానిమోడి దివ్యాంగులని వీరికి నామకరణం చేశారని వీరి అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శుక్రవారం నాడు విశాఖలో 339 మందికి శనివారం అనకాపల్లిలో 400 మందికి ఉపకరణాలు అందచేస్తున్నామన్నారు. విశిష్ట అతిది జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి లాలం భవానీ భాస్కర్ ప్రసంగిస్తు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు 3 వేలు రూపాయలు పింఛన్ అందచేస్తు వీరి అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. గౌరవ అతిధి జివిఎంసి కమీషనర్ హరినారాయణ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈడి రాహుల్ భరద్వాజ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐఓసి జిఎం వివి ప్రసాద్, అలిమ్ కో మేనేజర్ కె.వి. రాజేష్, పరిమితా బెనర్జీ , రూపాకుల, రవికుమార్, జగదీశ్, సత్యా శ్రీనివాస్, తిరుమలరావు, లలిత మరియు అలిమే కో సిబ్బంది పాల్గొన్నారు.



*పెదగంట్యాడ : జమ్మూ కాశ్మీర్‌లో సిఆర్‌యఫ్ జవాన్ల పై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలంటూ గాజు వాకలోని పలు చోట్ల నిరసనలను వ్యక్తం చేశారు. గాజువాకలోని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన 47 మం ది సిఆర్‌ఎఫ్ జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. సీఆర్ యఫ్ జవాన్ల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. ఈ ర్యాలీ లో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.*

# విజయభాను సంపాదకీయం

## పార్లమెంటు పరమోన్నతమైనది

పదహారవ లోక్‌సభ పూర్తికాలం మనుగడలో ఉండి బుధవారం నాడు చివరి సమావేశం జరుపుకొన్నది. ఈ సందర్భంగా- గత పార్లమెంటు సమావేశాలతో పోలిస్తే చర్చాకాలం కొన్నిగంటలు ఎక్కువగా సాగిందా లేక తక్కువగానా అనే కోణంలో లెక్కలు కట్టడం పరిపాటి. కానీ పార్లమెంటుకున్న గురుతర బాధ్యతలతో పోలిస్తే ఈ గంటల లెక్క అత్యల్పమైన విషయం. చర్చల సరళి ఎట్లా ఉన్నది, దేశ ప్రయోజనాల పరిరక్షణలో, ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో పార్లమెంటు ఏమేర సఫలమైందనేది పరిగణించవలసిన విషయం. ప్రజాస్వామ్యవ్యవస్థలో పార్లమెంటు పరమోన్నతమైనది. రాజ్యాంగ సవరణ మొదలుకొని విధానాల రూపకల్పన, చట్టాలను చేయడం, దేశ దిశను నిర్దేశించడం వంటి ప్రతి ఒక్క అంశం పార్లమెంటు పరిధిలోనిదే. ఆధునిక రాజ్యంలో ప్రజల బాగోగులన్నీ పట్టించుకోవడం పార్లమెంటు బాధ్యత. కానీ ఐదేండ్ల కాలంలో పదహారవ లోక్‌సభ ఈ కర్తవ్య నిర్వహణలో సఫలమైనట్టు మాత్రం కనిపించడం లేదు. ప్రధాని మొదలుకొని మంత్రులంతా పార్లమెంటుకు తరచుగా హాజరై చర్చలను ఫలవంతం చేయాలె. కానీ ప్రధాని మోదీకి పార్లమెంటుకు హాజరై చర్చల్లో పాల్గొనడానికి సమయం దొరికినట్టులేదు! లేదా పార్లమెంటుకు వెళ్ళడాన్ని ఆయన ప్రాధాన్యాంశంగా భావించినట్టు లేరు. ఇక కాంగ్రెస్ సంగతికి వస్తే, ఆ పార్టీ చరిత్రలోనే అతి తక్కువ సీట్లు గెలుచుకున్నది. దేశంలో పలు రాష్ట్రాలకు విస్తరించి ఉన్నప్పటికీ, పార్లమెంటులో గళాన్ని శక్తిమంతంగా వినిపించలేకపోయింది. టీఆర్ఎస్ సభ్యులు తక్కుమందే ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడటంలో శక్తికి మించి కృషి చేశారు. మనకంటూ ప్రాంతీయ రాజకీయపక్షం ఉండటం ఎంత ప్రయోజనకరమో దీనివల్ల అర్థమవుతున్నది. తెలంగాణ కొత్త రాష్ట్రంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేస్తుంటే, జాతీయ రాజకీయపక్షాలు రెండూ మాట సహాయం కూడా చేయకపోవడం దారుణం. ప్రధాని మోదీ కీలకమైన పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీసుకునే ముందు పార్లమెంటుతోనో కనీసం మంత్రివర్గ సభ్యులతోనో చర్చించకపోవడం ఆశ్చర్యకరం. మోదీకి తగినట్టుగా రాజకీయపక్షాలు కూడా ఎంతో బాధ్యతారహితంగా వ్యవహరించాయి. దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉంటే, పార్లమెంటు సభ్యులు తమకేమీ పట్టనట్టుగా ఉండటం ఆశ్చర్యకరం. దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడిపోయింది. పలు రాష్ట్రాలలో రైతుల ఉద్యమాలు సాగుతున్నాయి. అయినా పార్లమెంటు దీనికి పరిష్కారం సూచించలేకపోయింది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఏవో కొన్ని గంటలు చర్చించడం కాదు కావలసింది. వ్యవసాయరంగాన్ని సంస్కరించి సంక్షోభం నుంచి గట్టెక్కించడం పార్లమెంటు బాధ్యత. నిరుద్యోగం పెరిగిపోయి యువతలో అసంతృప్తి రగులుతుంటే పట్టించుకోనే లేదు. గత ఐదేండ్లలో బలహీనవర్గాలపై మూక దాడులు భారీ సంఖ్యలో సాగాయి. ఇవాళ గోమాంసం పేర దాడులు సాగాయి. రేపు దాడులకు మరో ముసుగు తగిలించుకోవచ్చు. చట్టబద్ధ పాలన చట్టుబండలైపోతుంటే పార్లమెంటు నిస్సహాయంగా ఉండిపోయింది. ఆర్థిక నేరస్థులు ఏ అడ్డంకులు లేకుండా దేశం విడిచి వెళ్ళిపోతున్నారు. సీబీఐ వంటి సంస్థలు మరింత వివాదాస్పదమయ్యాయి. కేంద్ర రాష్ట్ర సంబంధాలు దెబ్బతిన్నాయి. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సవాలు చేయడంలో ఎవరి బాధ్యత ఎంత? ఈ ఘటనపై అన్నిపక్షాలను సముదాయించవలసిన బాధ్యత పార్లమెంటుకు లేదా? ఒకవైపు చైనా అత్యాధునిక వైజ్ఞానిక రంగాలన్నిటిలో అగ్రరాజ్యాలను సవాలు చేసే స్థాయిలో దూసుకుపోతున్నది. మారుతున్న ప్రపంచంలో మన స్థానమెక్కడ అని చర్చించుకోవలసిన సభ్యులు ఇంకా స్పీకర్ పోడియం వైపు కాగితపు విమానాలను విసిరేసే దశలోనే ఉండటం బాధాకరం.

ఒక రైటిస్టు పార్టీ పూర్తి మెజారిటీ సాధించుకోవడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. పూర్తి మెజారిటీ గల ప్రభుత్వం కావడం వల్ల ప్రపంచంలో విశిష్ట గుర్తింపును పొందిందని ప్రధాని మోదీ లోక్‌సభ చివరిరోజు ప్రసంగంలో అన్నారు. కానీ ప్రభుత్వానికి గుర్తింపు (ఏకపార్టీ) మెజారిటీ వల్ల రాదు. బ్రిటన్‌తో సహా పలు యురోపియన్ దేశాలలో అన్నివేళలా ఏకపార్టీ మెజారిటీ ప్రభుత్వాలు లేవు. మైనారిటీ ప్రభుత్వాలు ఉన్నా రాజకీయ వ్యవస్థ స్థిరత్వం, స్వభావాన్ని బట్టి విశిష్టమైన గుర్తిం పు లభిస్తుంది. మన ప్రజాస్వామ్యవ్యవస్థల సుస్థిరత వల్ల మన దేశానికి గుర్తింపు ఉన్నదే తప్ప ఏదో ఒక పక్షం మెజారిటీ కలిగి ఉండటం వల్ల కాదు. ప్రజాస్వామిక వ్యవస్థలను నీరుగార్చితే మన దేశానికి ఈ గౌరవాభిమానాలు ఉండవు. నెహ్రూ కాలంలో, ఆ తరువాత మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యంగా పేరొందడానికి కారణం- మన పార్లమెంటరీ వ్యవస్థ. అంతే తప్ప ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ గత లోక్‌సభలో బీజేపీ మెజారిటీ సాధించడం వల్ల కాదు.

# అమరవీరులకు జోహార్లు



సబ్బవరం : కాశ్మీరు లోయలో జరిగిన ఉగ్రవాదుల ఉన్మాద చర్యను ప్రతి భారతీయుడు ఖండించాల్సిందేనని మండల కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం సబ్బవరం మండల ప్రజలు, అమర వీరులకు జోహార్లు అర్పించారు.

ఉగ్రవాదుల ఉన్మాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు ఆత్మకు శాంతి చేకూ రాలని మండల కేంద్రంలో మౌనం పాటించారు. భారతదేశ రక్షణకు ప్రతిపౌరుడు ఒక సైనికునిగా ఉంటారని పాకిస్తాన్ ఉగ్రవాదులను హెచ్చరించారు.


ప్రతి పౌరుడు దేశ రక్షణతో పాలు పంచుకుంటారని పిరికిపందలాగా చాటు, మాటు దెబ్బతీయడం మంచిది కాదని నినాదాలు చేశారు.

# మన్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలి

**- ప్రతీ 3నెలలకు పాలకవర్గ సమావేశం మన్యంలో తాగునీటికి అధిక ప్రాధాన్యత మలేరియాపై అప్రమత్తం ప్రతీ శుక్రవారం డ్రైడే - పసుపు కుంకుమ నగదు పంపిణీ సజావుగా జరగాలి - ప్రశాంతంగా పాలకవర్గ సమావేశం - జిల్లా కలెక్టర్ కె. బాస్కర్ - 27శాఖల పురోగతిపై సమీక్ష**



పాడేరు : ఏజెన్సీలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడి ఏ చైర్యన్ ఐటిడిఏ , జిల్లా కలెక్టర్ కె. భాస్కర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో 70వ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇక మీదట ప్రతీ మూడునెలలకు ఒకసారి ఆఖరి శుక్రవారం రోజున పాలక వర్గం సమావేశం నిర్వహిస్తామన్నారు. ఆ సమయంలో అధికారులు సెలవులు పెట్టకూడదన్నారు. ముందుగా గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ ఏడాది శ్రీ మోదకొండమ్మ ఉత్సవ నిర్వహణకు ముందుగానే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఏజెన్సీలో తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో తాగునీటి పథకాల నిర్వహణ బాధ్యత పంచాయతీ సెక్రటరీలపైనే ఉందన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న పసుపు కుంకు) ను డబ్బు మహిళలకు అడ్డంకులు సృష్టించకుండా నగదు పంపిణీ చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. సెంట్రల్ డ్రగ్ స్టోరుకు ముందుగానే ఇండెంట్ పెట్టి మందులు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో ప్రహరీ గోడలు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించాలని స్పష్టం చేసారు. ప్రతీ శుక్రవారం మన్యంలో ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి డ్రైడే పాటించాలన్నారు. తద్వారా దోమ లార్యాను నివారించాలని చెప్పారు.

**ఏజెన్సీలో గణనీయమైన ప్రగతి సాధించాం**

పాడేరు శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఐదేల్లో మన్యంలో గణనీయమైన అభివృద్ధిని సాధించామని చెప్పారు. ఏజెన్సీ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే నిదర్శనమని చెప్పారు. 2014 తరువాత విద్యాభివృద్ధి, వైద్యం సదుపాయాలు, రోడ్ల నిర్మాణాలు మెరుగుపడ్డాయన్నారు. పింఛన్లు, గృహనిర్మా ణాలు లబ్దిదారులకు పారదర్శకంగా జరుగుతున్నాయని చెప్పారు. పసుపు కుంకుమ డబ్బులు ఇవ్వడానికి బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారని మహిళల పట్ల నిర్లక్ష్యధోరణిని విడనాడాలని సూచించారు. ముఖ్యమంత్రి మానసపుత్రిక డ్వాక్రా సంఘాలన్నారు.

డ్వాక్రా సంఘాలకు డబ్బులు ఇవ్వడానికి అడ్డంకులు సృష్టించ కూడదని చెప్పారు. ఏజెన్సీలో కొన్ని చోట్ల తాగునీటి పథకాలకు సోలార్ పేట్లు బిగించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పాడేరు పట్టణానికి సుందరీకరణకు అనుకున్నట్టుగా ప్రాజెక్టు అధికారి కృషి చేస్తారని చెప్పారు. నేను ఎప్పుడు ఉద్యోగుల పక్షపాతిగానే ఉంటానన్నారు. గత ఐదేల్లో జరిగిన పాలక వర్గ సమావేశానికి నేడు జరిగిన సమావేశానికి చాల వ్యత్యాసం ఉందన్నారు. ప్రశాంతంగాపాలక వర్గం సమావేశం జరిగిందన్నారు.

**26 ప్రభుత్వ శాఖలతో సమీక్ష**

ఏజెన్సీలో 26 ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించారు. వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, ప్రత్యేక చిన్న నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రహదారులు భవనాలశాఖ, గిరిజన సంక్షేమం (విద్య), విద్యాశాఖ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ, కాఫీ పథకం , ఉద్యానవనాలు, గృహనిర్మాణం, పశు సంవర్ధకశాఖ, వెలుగు, గిరిజన సహకార సంస్థ, పట్టు పరిశ్రమ, అటవీశాఖ, ఐసిడి ఎస్,తదితరశాఖల అధికారులతో సమీక్షించారు. ఏజెన్సీలో అధికారులు ఐటిడి ఏ పి ఓ అనుమతి తీసుకుని సెలవు పెట్టాలన్నారు. పసుపు కొనుగోలు కురూ.50 లక్షల రివాల్వింగ్ ఫండ్ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డి. కె. బాలాజీ మాట్లాడుతూ పసుపు రైతులనుండి పసుపు కొనుగోలుకు రూ.50 లక్షలు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేస్తామని పాలకవర్గం ఆమోదించాలని కోరారు. ఆరోగ్యశ్రీలో వర్తించిన రోగాలకు ఐటిడి ఏ ద్వారా నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రతిపాదించారు. ఆశ్రమపాగశాలల్లో ను చెందిన విద్యార్థుల కుటుంబాలకు యూనిట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

**రూ.6 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పాడేరు నియోజక వర్గంలో రూ.6కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు పాడేరు శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన చేసారు. నియోజక వర్గం రూ.5కోట్లతో సామాజిక భవనాలు, కొక్కిరాపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో రూ.100లక్షలతో చేపడుతున్న అదనపు పాఠశాల భవనం నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహాం, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కె. అప్పారావు, సబ్ కలెక్టర్ డా. వేంకటేశర్, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎంపిపిలు కె.మచ్చుమ్మ, సాగిన బాలరాజు, టి.సత్యవేణి, సి.హెచ్ ఉమామహేశ్వరరావు, జెడ్ పిటిసిలు,జె.గంగాభవాని, జి.నళినీ కృష్ణ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయం కవి

### ఊహల-పల్లకి

కల-కల-కల
కిల-కిల-కిల
కోకిలమ్మ కుహ: కుహ:లు చేశావె!
గల -గల -గల
గిల-గిల-గిల
గోదావరి నడకల్లా!
వోయిలు -వొలక బోసావె!
చల - చల- చల
చిల-చిల-చిల
వాన చినుకుల్లా!
వాలావే - నా ఒంటిపైనా! ...॥కల॥
జల-జల-జల
జిల-జిల-జిల
అంతర జాలం చూపించవే ఇకనైనా!
వేయనా!... తీయనా!
తియ్యినా!... వేయనా!
జమ చెయ్యినా!
నా ఆర్థిక లావాదేవీలు
నీ కుహ:రంలో
తేలనా!... ములగనా!
ములగనా!.. తేలనా!
తేలి - తేలి- ములగనా!
నీ నది నీటి మడుగులో
డల - డల - డల
డిల- డిల- డిల
దమరుకం మ్రోగించనా
నీ మదిలోనా! ...॥కల॥
బల - బల-బల
బిల-బిల-బిల
తిరిగానే - తిరిగానే నీ చుట్టూ బొంగరంలా!
ఓనాడు
పల - పల-పల
పిల- పిల- పిలా
నీ ఊహల- పల్లకిలో ఊగనా!
పిల్లన గ్రోవి మోగించనా! ఈనాడు ఇకపైనా! ...॥కల॥

...కవితా రచన
యల్:సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : ఏకాదశి ఉ.6.56; ద్వాదశి రా.తె.4.55; ఆర్ద్ర ప.3.44; రా.వ.3.04ల 4.34.
శనివారం 16-02-2019

**మేషం** : భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. **వృషభం** :రావల సిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచన లుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిథునం** : కోర్టు వ్యవహారాలు, స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటి వారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. **ధనుస్సు** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. **మకరం** :రాజకీయ నాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. **కుంభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతావరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. **మీనం** :వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కార మవుతాయి.

# ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మను గెలిపించండి

**యుటిఎఫ్., ఎస్‌టియు., ఏపీటీఎఫ్ విజ్ఞప్తి**

విశాఖపట్నం : ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ అనేక ఉద్యమాలను సంఘటితంగా కలుపుకుంటూ ఏకత్రాటిపై నడిపించగలిగిన వ్యక్తి పాకలపాటి రఘువర్మ అని యుటిఎఫ్., ఎస్‌టియు., ఏపీటీఎఫ్ సంయుక్తంగా పేర్కొన్నాయి. అన్ని సంఘాల మద్దతుతో ఎన్నికలలో నిలబడుతున్న రఘువర్మను గెలిపించవలసినదిగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జి, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రఘురామిరెడ్డి, పి. పాండురంగ వరప్రసాద రావు, ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.ఎస్. సన్యాసిరావు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామి రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడుతూ, ఎఫ్ఎపిటిఓ తదితర సంస్థలతో సంఘటితంగా పోరాడడం జరుగుతోందని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. పాండురంగారావు మాట్లాడుతూ వేగంగా జరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పొరేటరీకరణను వ్యతిరేకిస్తూ శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్న రఘువర్మను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ విశాఖ జిల్లా శాఖ అధ్యక్షుడు సమరాన నాథ్, ఉపాధ్యాయ సంపాదకులు ఎస్. జగన్నాధరావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతాంజనేయ ప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్సులు డి. రాము, జి. గిరిధర్, ఎపిటిఎఫ్ విశాఖ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. పెద్ది నాయుడు, ఆర్. శ్రీనివాసరావు, విశాఖ జిల్లా ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. శామ్యూల్, జగదీష్ బాబు, ఇ. పైడిరాజు, విజయనగరం జిల్లా ఎస్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. జోగారావు, వై.ఎప్పారావు, శ్రీకాకుళం జిల్లా ఎస్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. ప్రభాకర రావు, ఎస్. శ్రీనివాస పట్నాయక్, యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన జాకీర్ ఆలీ, జి చిన్నబ్బాయి, యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు, యుటిఎఫ్ విజయనగరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. మురళీ మోహన్, జె రమేష్ పట్నాయక్, ఎపిటిఎఫ్ విజయనగరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జోగినాయుడు, షేక్, ఎపిటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్. అచ్యుతరావు, కె. భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు



విజయనగరం : విజయనగరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా నాలుగున్న సంవత్సరాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రశారం 11వ వార్డులో 11 లక్షల వ్యయంతో కాలువల నిర్మాణానికి చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. అలాగే మినర్వా జంక్షన్ నుండి పాపులర్ హౌస్ వరకు 10 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డులను సమానదృష్టితో చూస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పట్ట ణంలో మట్టిరోడ్లు లేకుండా చేయడమే ధ్యేయంగా అనేక సిసి, బీటీ రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెన్నా రూపవాణితదితరులు పాల్గొన్నారు.

# పురోహితులు వ్రతాలు చేయించడానికా? వైదిక కార్యక్రమాలకా?

### ఆరోపణలు, ప్రత్యారోపణలతో దేవస్థానం పరువు తీస్తున్నారు
### వైదిక కార్యక్రమాలు పెరగడంతో పురోహితుల సంఖ్యా పెంచాలి
### అవగాహన రాహిత్యంవల్లే తప్పుడు ప్రచారాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వ్రత పురోహితుల పదోన్నతుల విషయంలో పురోహితులు వర్గాలుగా చీలిపోయి ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ దేవాలయం పరువు ప్రతిష్టలను బజారుకీడుస్తున్నారు.

**అసలు తప్పు ఎక్కడ జరుగుతోంది.**
**సరిదిద్దవలసిన అంశాలు ఏంటి?**

దేవస్థానంలో వ్రత పురోహితులు భక్తులచే వ్రతాలు చేయించడానికి మాత్రమే నియమింపబడతారు. నిత్యం వైదిక కార్యక్రమాలలో అర్చకులు , వేద పండితులతో పాటు కొంతమంది పురోహితులు పాల్గొనడం జరుగుతోంది. గతంలో వైదిక కార్యక్రమాలు పరిమిత సంఖ్యలో ఉండేవి , వ్రతాలు పరిమిత సంఖ్యలో జరిగేవి కనుక వైదిక కార్యక్రమాలకి అర్హులైన పురోహితులను ప్రత్యేక సర్క్యులర్ ద్వారా తాత్కాలికంగా నియమించుకునే వారు. ప్రస్తుతం దేవస్థానంలో వైదిక కార్యక్రమాలు కొత్తగా ప్రవేశపెట్టడం వలన పురోహితులు అవసరం కూడా ఎక్కువగా ఉంటోంది.

దేవస్థానంలో వైదిక కార్యక్రమాలు పరిశీలిస్తే గతంలో స్వామివారి జన్మ నక్షత్రం మఖ నక్షత్ర అభిషేకాలు, నక్షత్ర హోమం, నిత్య కళ్యాణం, వార్షిక బ్రహ్మోత్సవాలు వంటి పరిమిత వైదిక కార్యక్రమాలు మాత్రమే ఉండేవి .2011 సంవత్సరం వరకు కమీషనర్ ఉత్తర్వుల ప్రకారం వైదిక కార్యక్రమాలకు అదనపు పారితోషికం ఇచ్చేవారని, కాల క్రమేణా దేవాలయం దినదినాభి వృద్ధి చెందిన తరువాత ప్రస్తుతం స్వామివారి మాసవారీ, జన్మ నక్షత్రం రోజున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం , ప్రతీరోజు ఆయుష్య హోమం , ప్రతీ శుక్రవారం చండీ హోమం , ప్రతీ పౌర్ణమికి ప్రత్యంగిర హోమం , ప్రతినిత్యం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ , ప్రతీ ఏకాదశి నాడు స్వామివారి మూల మూర్తులకు లక్ష పత్రి పూజ , శుక్రవారం రోజున అమ్మవారికి కుంకుమార్చన , పునర్వసు నక్షత్రం రోజున క్షేత్ర పాలకుడు రామాలయంలో అభిషేకం, ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకులతో అర్చన ,ప్రతీ ఆదివారం సూర్య నమస్కారములు , తొలిపావంచాల వద్ద కనక దుర్గ ఆలయంలో మూలా నక్షత్రం రోజున కుంకుమ పూజలు , అమావాస్య రోజున లలితా సహస్ర హోమం , నిత్య కళ్యాణం , ఇవే కాకుండా వసంత నవరాత్రులు , శ్రావణ మాసంలో స్వామివారి ఆవిర్భావ ఉత్సవాలు , వరలక్ష్మీ వ్రతాలు , వైశాఖ మాసంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు , దేవీ నవరాత్రులు , కార్తీక మాసంలో ప్రతీ సోమవారం స్వామివారికి అభిషేకాలు, లక్షపత్రి పూజలు, ధనుర్మాసంలో నిత్యం గ్రామోత్సవం మొదలగు వైదిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటితో పాటు ప్రతీనిత్యం అన్నప్రాశనలు, నామకరణలు, వాహన పూజలు మొదలగు వైదిక కార్యక్రమాలు అన్నింటిలోనూ సుమారు 100 మంది పురోహితులు పాల్గొనడం జరుగుతోందని, పై పూజా కార్యక్రమాలకి పాల్గొనుచున్నందుకు మాకు ఏవిధమైన అదనపు పారితోషికం ఇవ్వడం లేదని పురోహితులు వాపోతున్నారు.

గతంలో వైదిక కార్యక్రమాలు పరిమితంగా ఉండేవి వ్రతాల సంఖ్య పరిమితంగా ఉండేది కనుక కొంత మంది కార్యక్రమాలకు వెళ్లినప్పటికీ మిగిలిన పురోహితులు వ్రతాలు నిర్వహణ చేయడం జరిగేదని, ప్రస్తుతం వైదిక కార్యక్రమాలు గణనీయంగా పెరిగాయని 2011 సంవత్సరంలో 240 మంది వ్రత పురోహితులు ఉంటే ప్రస్తుతం 214 మందే పనిచేస్తున్నామని , పురోహితులు సంఖ్య తగ్గడం , వైదిక కార్యక్రమాలు పెరగడం, సంవత్సరానికి 5 లక్షల పైబడి వ్రతాలు జరుగుతుండడం వలన వైదిక కార్యక్రమాలలో పాల్గొనే వారిమీదా అదే సందర్భంలో ఇటు వ్రతాలు నిర్వహించే వారిమీద అదనపు పనిభారం పడుతోందని చెబుతున్నారు.

దేవస్థానం పురోహితులకు వ్రతాలు టిక్కెట్లు అమ్మకంపై 30 శాతము మాత్రమే చెల్లించడం జరుగుతోందని. గతంలో వైదిక కార్యక్రమాలకు ఎక్కువ మంది పురోహితులు వెళ్ళవలసిన అవసరం ఉండేది కాదని ప్రస్తుతం ఎక్కువమంది వెళ్ళవలసిన ఆవశ్యకత ఉంటోంది. కనుక వైదిక కార్యక్రమాలలో పాల్గొనుచున్న పురోహితులకు పూజలు టిక్కెట్లు అమ్మకాల్లో కొంత కమీషన్ అదనపు పారితోషికం గా ఇవ్వడం వలన వారు సంతృప్తి చెందుతారని, అలాగే గ్రేడ్ వారీ పదోన్నతులు సర్వీసు పరిగణనలోకి తీసుకుని కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం మాత్రమే చేయాలని మెజారిటీ పురోహితుల వాదన.

ఈ విధంగా అధికారులు ఆలోచన చేయడం వలన పురోహితులలో భేదాభిప్రాయాలు సమసి పోతాయని మెజారిటీ పురోహితులు అభిప్రాయ పడుతున్నారు.

ఏది ఏమైనా సీనియారిటీ కలిగిన మెజారిటీ పురోహితులు సర్వీసు ప్రకారం పదోన్నతుల కోసం తాపత్రయ పడుతుంటే వైదిక కార్యక్రమాలలో పాల్గొనే పురోహితులు గౌరవంతో పాటు పదోన్నతుల కోసం తాపత్రయ పడుతున్నారు.

ఇటువంటి సందర్భంలో కొంత మంది పురోహితులు అవగాహనా రాహిత్యం వలన తప్పుడు ప్రచారం చేస్తూ ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్నారు. ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు ఉన్నతస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుని ఆలయ ప్రతిష్టను పెంపొందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఆసీస్‌తో సిరీస్‌కు భారత జట్టు ఎంపిక

ముంబై: త్వరలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో ద్వైపాక్షిక సిరీస్ ఆడబోయే భారత జట్టును ఎంపిక చేశారు. ప్రధానంగా రెండు టీ20ల సిరీస్‌తో పాటు తొలి రెండు వన్డేలకు టీమిండియా జట్టుకు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు. విరాట్ కోహ్లి తిరిగి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుండగా, రోహిత్ శర్మను వైస్ కెప్టెన్‌గా నియమించారు.

ఈ సిరీస్‌కు రోహిత్ శర్మకు విశ్రాంతి ఇస్తారని తొలుత భావించారు. కాగా, రోహిత్ శర్మను రెండు టీ20ల సిరీస్‌తో పాటు తొలి రెండు వన్డేలకు కూడా ఎంపిక చేస్తూ చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టును దాదాపు ప్రకటించారు. ఇటీవల దేశవాళీ ఆకట్టుకుంటున్న పేసర్ ఉనాద్కట్‌కు చోటు దక్కుతుందని భావించినా అతనికి నిరాశే ఎదురైంది. భారత ఓపెనర్ కేఎల్ రాహుల్‌ను తిరిగి జట్టులో ఎంపిక కాగా, పేసర్ ఉమేశ్ యాదవ్ కూడా టీ20 జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

ఆసీస్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు: విరాట్ కోహ్లి(కెప్టెన్), రోహిత్ శర్మ( వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్, రిషభ్ పంత్, దినేశ్ కార్తీక్, ఎంఎస్ ధోని, హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా, విజయ్ శంకర్, యజ్వేంద్ర చహల్, బూమ్రా, ఉమేశ్ యాదవ్, సిద్ధార్థ్ కౌల్, మయాంక్ మార్కండే ఆసీస్‌తో తొలి రెండు వన్డేలకు భారత జట్టు: విరాట్ కోహ్లి(కెప్టెన్), రోహిత్ శర్మ(వైస్ కెప్టెన్), శిఖర్ ధావన్, అంబటి రాయుడు, కేదర్ జాదవ్, ఎంఎస్ ధోని, హార్దిక్ పాండ్యా, బూమ్రా, మహ్మద్ షమీ, యజ్వేంద్ర చహల్, కుల్దీప్ యాదవ్, విజయ్ శంకర్, రిషభ్ పంత్, సిద్ధార్థ్ కౌల్, కేఎల్ రాహుల్.

# ఆధార్-పాన్ అనుసంధానం తప్పనిసరి

### ఆదాయ పన్ను చెల్లింపుదారులకు సీబీడీటీ స్పష్టీకరణ

దిల్లీ: ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయాలంటే తప్పనిసరిగా ఆధార్, పాన్ కార్డులను అనుసంధానం చేయాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) శుక్రవారం తెలిపింది. మార్చి 31లోగా ఈ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసుకోవాలని పన్ను చెల్లింపుదారులకు బోర్డు సూచించింది. ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 139ఏఏ ప్రకారం ఆదాయ పన్ను రిటర్నులకు.. ఆధార్, పాన్ కార్డుల అనుసంధానం తప్పనిసరి అని దేశ అత్యున్నత న్యాయ స్థానం ఫిబ్రవరి 6న తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆధార్‌ను బ్యాంకు ఖాతాలకు, మొబైల్ ఫోన్లకు, పాఠశాల దరఖాస్తులకు అనుసంధానించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది.

దేశంలోని పాన్‌కార్డులు కలిగిన వారిలో దాదాపు సగం మంది ఆధార్, పాన్‌లను అనుసంధానం చేయలేదని గత నెల జరిగిన ఓ సమావేశంలో సీబీడీటీ మాజీ ఛైర్మన్ సుశీల్ చంద్ర అన్నారు. ఆదాయపు పన్నుశాఖ 42కోట్ల పాన్ కార్డులను జారీ చేస్తే అందులో కేవలం 23కోట్ల పాన్ కార్డులు కలిగిన వారు మాత్రమే ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

### రాజశ్యామల అమ్మవారి దేవాలయం
# ఆధ్యాత్మికత, ప్రశాంతతకు నిలయం

### సుందరంగా తీర్చిదిద్దబడిన శ్రీపీఠం
### శ్రీచరణులను దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



విశాఖపట్నం : శ్రీ శారదాపీఠంలో నూతనంగా రూపుదిద్దుకున్న శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆలయం బహుసుందరంగా ఉందని, పీఠ ప్రాంగణంలో అడుగుపెట్టగానే ఆధ్యాత్మికత, ప్రశాంతత చేకూరుతాయని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శారదా పీఠాన్ని ఆయన దర్శించుకున్నారు. అలౌకిక ఆనందాన్ని పొందారు. ఈ సందర్భం గా లక్ష్మీనారాయణ షణ్మతస్థాప నాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలుసుకొని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠప్రాంగణంలో గల సకల దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం శ్రీ స్వామివారితో కొద్ది సేపు ఏకాంతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భముగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ పీఠం ఆధ్యాత్మికత వాతావరణంతో ఎంతో ప్రశాంత ఉన్నదన్నారు. కొత్తగా నిర్మించిన శ్రీ శారదా స్వరూప రాజశ్యామల దేవాలయం ఎంతో సుందరంగా తీర్చిదిదారన్నారు. శ్రీ స్వామివారి ఆశీస్సులకై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.

### భారత జవాన్లపై ఉగ్రదాడిని
# పౌరసమాజం ఖండించాలి

### యుద్ధం వద్దు శాంతి ముద్దు .. విద్యార్థుల శాంతి ప్రదర్శన
### వీరుల కుటుంబాలకు అండగా నిలవాలి .. గీతం అధ్యక్షుడు శ్రీభరత్



విశాఖపట్నం : భారత్ జవాన్ల పై ఉగ్ర దాడిని పౌర సమాజం అంతా ఏకమై ఖండించాలని, అమర వీరుల కుటుంభాలకు అండగా నిలవాలని గీతం విద్యా సంస్థల అద్యక్షుడు శ్రీభరత్ పిలుపునిచ్చారు.

పుల్వామా జిల్లాలో దేశ రక్షణ కోసం వెళుతున్న సీఆర్పీఎఫ్ జవాన్ల పై ఉగ్రవాదులు దాడి చేసి ప్రాణాలు బలిగొన్న సంఘలనపై శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలోని మహాత్మాగాంధీ స్క్వేర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన శాంతి ప్రదర్శనను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సమాజంలో అణగారిన వర్గాల ప్రజల సమస్యలను సరిఅయిన విధంగా అర్థం చేసుకుని చేయూతను అందించలేని పరిస్థితుల కారణంగా వారి నుంచి ఉగ్రవాదులుగా మారతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మన గూర్చి మాత్రమే ఆలోచించేకునే పరిస్థితుల నుంచి మనచుట్టూ ఉన్న అణగారిన వర్గాల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని సాద్యమైనంతవరకు చేయూతను అందించాల్సిన బాద్యత పౌర సమాజం పైనా ఉందన్నారు.

సమస్యల పరిష్కారానికి గాంధీ మార్గం ఎంచుకోవాలి తప్ప ఉగ్రవాదం కాదన్నారు. ప్రాణాలు కోల్పోయిన అమరజవాన్ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. గీతం ఎన్‌సిసి, రోటరాక్ట్ క్లబ్, జీతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) వలంటీర్లు "యుద్ధం వద్దు శాంతి ముద్దు" ఉగ్రవాదం మానసిక రోగం అంటూ బ్యానర్లను ప్రదర్శించారు.

గీతం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం హైదరాబాద్ ప్రాంగణం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ఎన్.సి.సి అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రమ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి, విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌లాంటి మరో నాయకుడ్ని కనలేం..

### - సూపర్‌స్టార్ మమ్ముట్టి - విశాఖలో యాత్ర టీం అభినందన సభ



యాత్ర చిత్ర యూనిట్‌కు, వైఎస్ఆర్ పాత్ర ధారి సూపర్‌స్టార్ మమ్ముటికి అభినందనలు తెలియజేస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ.



విశాఖ సిటీ : దక్షిణ భారత దేశంలో అన్ని భాషలలో, ఎన్నో సినిమాలలో నటించి మెప్పించినా కలగని ఆనందం యాత్ర సినిమాలో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్ర ద్వారా ఎంతో అనుభూతి, ఆనందానికి లోనయ్యానని సూపర్‌స్టార్ మమ్ముట్టి తెలియజేశారు. శుక్రవారం విశాఖ వేదికగా జరిగిన యాత్ర సినిమా విజయోత్సవ సభలో ఆ చిత్రంలో నటించి., పని చేసిన కళాకారులు, సాంకేతిక నిపుణులు అందరూ హాజరయ్యారు. ఈ సినిమాలో నటించిన నటీనటులకు విశాఖ వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. యాత్ర యూనిట్ సభ్యులు, చిత్ర దర్శకుడు మహీవీ రాఘవ్, నిర్మాతలు విజయ్ చల్లా, శశిదేవ్ రెడ్డి.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com